Licensed to post without Prepayment No. J/Nellore/003/2018-20 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03






# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి www.lawyerteluguweekly.com

• ఎన్నికల నామ సంవత్సరం - 2019

# నేతల జాతకాలు తేలనున్నాయి!




***2019*** *రానే వచ్చింది. దేశం, రాష్ట్రం, జిల్లా నేతల భవిత మరో 4 నెలల్లో తేలిపోనుంది. నువ్వా నేనా అంటూ అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సమరానికి సంసిద్ధమౌతున్నాయి. మంది మార్బలంతో పాటు ధనం ఇంధనం సిద్ధం చేసుకుంటున్నాయి. మొత్తం మీద 2019 ఎన్నికలు అటు భారతదేశం, ఆంధ్ర రాష్ట్రంలతో పాటు నెల్లూరు జిల్లాలో కూడా చారిత్రాత్మకం కాబోతున్నాయి.*

(మిగతా 15వ పేజీలో)




2019 నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

అత్యాధునిక హంగులతో
అత్యద్భుత డిజైన్లతో
అధునాతన భవనంలో




ప్రారంభం
19 జనవరి, 2019

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సమీపంలో, పాత జిల్లాపరిషత్ ఆఫీసు ఎదురుగా, ఆచారివీధి, బారకాసు సెంటర్, నెల్లూరు.



# కల్యాణ వైభవం...!

## డా॥ సిద్ధు - డా॥ ప్రీతి




ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ జడ్.శివప్రసాద్ - డాక్టర్ ప్రసన్నల కుమారుడు **సిద్దు - ప్రీతి**(తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి - శిరీషల కుమార్తె)ల కల్యాణం ఈ నెల 27వ తేదీ నెల్లూరులోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్ నందు జరిగింది. వధూవరులకు 'లాయర్' శుభాకాంక్షలు.

## లోకేష్ - లక్ష్మీస్నేహ



విశ్రాంత జిల్లా న్యాయమూర్తి మాడుపూరు నరసింహులునాయుడు - పద్మావతిల మనుమడు, మాడుపూరు వెంకటరామ్మోహనన్‌రావు - లక్ష్మిల కుమారుడు **లోకేష్ - లక్ష్మీ స్నేహ** (నెల్లూరు వాస్తవ్యులు రాటకొండ సుబ్బరాయుడు - తిరుపతమ్మల కుమార్తె)ల వివాహం ఈ నెల 21వ తేదీ నెల్లూరులోని పావని గార్డెన్స్ నందు జరిగింది. నవదంపతులకు 'లాయర్' శుభాశీస్సులు.

## అవినాష్ - సుష్మా



నెల్లూరురూరల్ మండల తొలి అధ్యక్షుడు తుమ్మతాటి రమణయ్య - పద్మల కుమారుడు **అవినాష్ - డాక్టర్ సుష్మాసుమలత** (ఖమ్మం జిల్లా మణుగూరు వాస్తవ్యులు దొడ్డ ఎబినేజరు - హేమలతల కుమార్తె)ల పరిణయం ఈ నెల 27వ తేదీ నెల్లూరులోని ఇన్‌ఫాంట్ జీసెస్ చర్చి నందు జరిగింది. వధూవరులకు 'లాయర్' శుభదీవెనలు.

## హర్షయాదవ్ - శోభారాణి



గూడూరు వాస్తవ్యులు మయూరి శ్యాంయాదవ్ సోదరుడు బండి వెంకటేశ్వరరావు - శైలజల కుమారుడు **హర్షయాదవ్ - శోభారాణి** (చిత్తూరుజిల్లా చెల్లూరు గ్రామ వాస్తవ్యులు బిల్లు తిరుమలయ్య - చెంచుకృష్ణమ్మల కుమార్తె)ల పెళ్ళి ఈ నెల 27వ తేదీ గూడూరులోని వనజకృష్ణ కళ్యాణ మండపంలో వైభవంగా జరిగింది. నవదంపతులకు 'లాయర్' శుభాభినందనలు.

# అందరికీ అందుబాటులో 'అపోలో' వైద్యం

న్యూరాలజీ సమస్యలతో బాధపడుతున్న రోగులు త్వరితగతిన కోలుకునేందుకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అపోలో ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని ఆ ఆసుపత్రి న్యూరాలజీ విభాగం అధిపతి డాక్టర్ బిందుమీనన్ చెప్పారు. నెల్లూరు ఆపోలో ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నగరంలోని మినర్వాగ్రాండ్‌లో ఈనెల 22న జరిగిన 5వ అంతర్జాతీయ న్యూరాలజీ సదస్సులో ఆమె పాల్గొని 'స్ట్రోక్ రిహాబిలిటేషన్ వర్క్‌షాప్' అంశంపై ప్రసంగించారు. డాక్టర్ బిందుమీనన్ పర్యవేక్షణలో జరిగిన ఈ సదస్సులో తొలుత అపోలో సంస్థల వైస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ప్రీతారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతివెలిగించి సదస్సును ప్రారంభించారు. అనంతరం అపోలో ఆసుపత్రి వైద్యులు వి.షాలిని, అనితాపిళ్ళైల సహకారంతో బిందుమీనన్ రూపొందించిన స్ట్రోక్ రిహాబిలిటేషన్ యాప్‌ను ఆవిష్కరించారు. రెండేళ్ళుగా వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ నుంచి అవార్డును, ఇంటర్నేషనల్ లీగ్ ఎగెనెస్ట్ ఎపిలెప్సీ నుంచి లీడర్‌షిప్ అవార్డును అందుకున్న డాక్టర్ బిందుమీనన్‌ను ఈ సందర్భంగా అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆపోలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ శ్రీరామ్‌సతీష్, యూనిట్ హెడ్ నవీన్, చిత్తూరు ఆపోలో కళాశాల ప్రిన్సిపల్ ఎంఎస్ శ్రీధర్, ఏపిఎంసి పరిశీలకుడు డాక్టర్ అశోక్, ఇండియన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ సెక్రటరీతోపాటు, ముగ్గురు అంతర్జాతీయ ప్రతినిధులు, మనదేశానికి చెందిన 400 మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

## ప్రముఖులతో ప్రీతారెడ్డి



అపోలో గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వైస్‌ఛైర్‌పర్సన్ శ్రీమతి ప్రీతారెడ్డి డిసెంబర్ 22వ తేదీ నెల్లూరొచ్చింది. అపోలో హాస్పిటల్ నెల్లూరు శాఖ మొత్తం తిరిగి పర్యవేక్షించిన ఆమె అనంతరం నగర ప్రముఖులతో కొంత సేపు ముచ్చటించింది. నెల్లూరు అపోలో ఆసుపత్రి ప్రారంభించిన నాటి నుండీ నాణ్యమైన వైద్యసేవలు అందించడానికి అవసరమైన సలహాలూ సూచనలూ ఇస్తున్న నెల్లూరు ప్రముఖులకు ఆమె కృతజ్ఞతలు తెలిపింది.

విద్యాసంస్థల కోసం ఒక సరిక్రొత్త ఆలోచనతో అపోలో ముందుకు వచ్చిందని, విద్యార్థి దశ నుండే పిల్లలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ నిత్యం వారికి అవసరమైన హెల్త్‌చెకప్‌లు అందిస్తూ రేపటితరం పౌరులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే క్రమంలో అపోలో ఈ ఆలోచన చేసిందని, స్కూల్స్ మరియు కాలేజీల కరస్పాండెంట్లు సహకరించి తమ ఆలోచనకి పరిపూర్ణత చేకూర్చవలసిందిగా ఆమె పిలుపునిచ్చారు.

శ్రీమతి ప్రీతారెడ్డి అపోలో హాస్పిటల్స్ ఛైర్మన్ ప్రతాప్ సి రెడ్డికి కుమార్తె. నిప్పో సంస్థల వ్యవస్థాపకులు పొట్టిపాటి ఓబులరెడ్డికి కోడలు. అటు నాన్నకి ఇటు తమ మామగారికీ నెల్లూరుతో వున్న అనుబంధాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

# ఫ్రెండ్స్ వాకర్స్ క్రిస్టమస్ వేడుకలు



క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఇటీవల నెల్లూరు ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఏసి స్టేడియంలో జరిగిన ఈ సంబరాల్లో అసోసియేషన్ అధ్యక్షుడు నలుబోలు బలరామయ్య నాయుడు మాట్లాడుతూ క్రిస్టమస్ పండుగ ప్రాముఖ్యాన్ని వివరించారు. క్రీస్తు రాకను గుర్తుచేస్తూ జరుపుకునే ఈ పండుగను అందరూ జరుపుకుని దేవుని ఆశీస్సులు పొందాలని, ప్రతిఒక్కరూ కరుణ, దయ, ప్రేమ కలిగి వుండాలని అన్నారు. తొలుత క్రైస్తవ సోదరులతో కలసి భారీ కేక్ కట్‌చేసి పంపిణీచేశారు. అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదరులకు శాంతాక్రజ్ ప్రతిమలు-టోపీలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి కొండూరు సుబ్బారావు, ఉపాధ్యక్షుడు జి.వి కృష్ణయ్య, సభ్యులు శ్యామ్ అరుణ్‌కుమార్, పి. రంగయ్య, కె.ప్రసాద్‌రావు, డి.రమణయ్య, కె.బి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం

ఈ నెల 21వ తేదీన నెల్లూరురూరల్ పడారుపల్లి వికలాంగుల కాలనీలోని ఆచార్య పి.సి.రెడ్డి సమాజ మందిరంలో వికలాంగులు, వృద్ధులు, బాలకార్మికుల పిల్లలకు అన్నదానం నిర్వహించారు. గువ్వల రాజశేఖరరెడ్డి తన తల్లి గువ్వల ఈశ్వరమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమం క్రాంతి మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి గుమ్మడి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఈదూరు గోపినాథ్‌రెడ్డి, గుమ్మడి రాజగోపాలరెడ్డి, రాజ్యలక్ష్మి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ సూపరింటెండెంట్‌లకు గెజిటెడ్ హోదా!

జిల్లా పరిషత్, మండల పరిషత్ ఇంజనీరింగ్ పరిధిలో పనిచేస్తున్న వి.ఆర్ సూపరింటెండెంట్‌లకు జి.ఓ ఎం.ఎస్ నెం. 242, తేది 24-12-2018 ద్వారా గెజిటెడ్ హోదా కల్పించారని పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్కాకుల పెంచలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జి.ఓ తేవడానికి కృషి చేసిన ఏపి ఎన్‌జిఓ అసోసియేషన్ అధ్యక్షులు పి.అశోక్‌బాబుకు, పంచాయితీరాజ్ మినిస్టీరియల్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.అమోస్‌బాబులకు ఆయన అభినందనలు తెలిపారు.


అత్యాధునిక వైద్యం అందరికీ అందుబాటులో...
30 YEARS of
1988 2018
SERVICE EXCELLENCE
GRAND OPENING
గొప్ప ప్రారంభం...
30-12-2018 ఆదివారము
24/7 EMERGENCY SERVICE
RICH SUPER SPECIALITY HOSPITALS
AMBULANCE
నిన్నటి వరకు పిల్లలకు మాత్రమే..
ఇప్పుడు పెద్దలకు కూడా...
డా॥ టి. రవికుమార్ రిచ్ హాస్పిటల్స్ వారి
RH
రిచ్ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్
మొత్తం కుటుంబానికి వైద్య సేవలు
పొగతోట, నెల్లూరు.
6305553869

## 'ప్రభా'తం

# కాంగ్రెస్‌కు బాబుతోనే ముప్పు



గత రెండు మూడు నెలల్లో చంద్రబాబు చేసిన రాజకీయం అంతా కూడా కాంగ్రెస్‌కు నష్టం కలిగించేదే! చంద్రబాబుతో జత కట్టబట్టే తెలంగాణలో ఘోర పరాజయాన్ని చవి చూడాల్సి వచ్చింది. అంతటితో పోయిందా? చంద్రబాబు పుణ్యమా అని ఎన్డీఏకు వ్యతిరేకంగా యూపిఏ కూటమితో కలిసి సాగాల్సిన పార్టీలన్నీ ఇప్పడు చెల్లాచెదురవుతున్నాయి. రాహుల్ ఒక్కడే వుండాల్సిన ప్రధాని రేసులో ఆయనకు మరో అరడజను మంది తోడయ్యారు.

దేశ రాజకీయాలలో ఇప్పుడొక రియాల్టీ షో నడుస్తోంది. ఈ షోలో వివిధ పార్టీల అధినేతలే పాత్రధారులు. ఈ షోలో ఎవరి పెర్ఫార్మెన్స్ వాళ్ళు ప్రదర్శిస్తున్నారు. అంతిమంగా అందరి లక్ష్యం ప్రధానమంత్రి పదవే! ఈ షోలో నటిస్తున్న మిగతా పాత్రధారులందరికీ కామన్ విలన్ ప్రధాని నరేంద్ర మోడీ!

ఈ రియాల్టీషోలో ప్రస్తుతం అందరికంటే ఎక్కువ యాక్షన్ చేస్తున్న నటుడు ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. జాతీయ రాజకీయాలన్నీ తన చుట్టూనే తిరుగుతుండాలనే తపనతో దేశంలోని అన్ని పార్టీల చుట్టూ తిరుగుతున్న నాయకుడు. చక్రం తిప్పుతానంటూ అందరిచుట్టూ చక్కర్లు కొడుతున్న ప్రపంచ మేధావి.

దేవేగౌడ, గుజ్రాల్, వాజ్‌పేయి, నరేంద్ర మోడీలను నేనే ప్రధానులను చేసానని చెప్పుకు తిరిగే చంద్రబాబు, చివరకు కాంగ్రెస్‌తో జత కట్టాడు. గొర్రె కసాయి వాడిని నమ్మినట్టు కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ చంద్రబాబును నమ్మాడు. ఇంతమందిని దేశానికి ప్రధానులను చేసిన వాడిని, నిన్ను ప్రధానిని చేయలేనా? అని ఆయన రాహుల్‌తో అని వుంటాడు. డైరక్ట్‌గా ఇంత బంపర్ ఆఫర్ తగులుతుంటే ఎందుకు కాదనాలనుకుని రాహుల్ కూడా చంద్రబాబు ఆఫర్‌కు తలొంచాడు. కాంగ్రెస్ - తెలుగుదేశంల దోస్తీ కుదిరి గట్టిగా మూడు నెలలు కాలేదు. ఈ పాటికే కాంగ్రెస్ నాయకులకు ఒక విషయం అర్ధమైవుండాలి.

చంద్రబాబు కాంగ్రెస్‌తో చేతులు కలపక ముందు వరకు జాతీయ రాజకీయాలలో ప్రధాని మోడీకి ప్రధాన ప్రత్యర్థి రాహుల్‌గాంధీనే! చంద్రబాబు ఎంటరయ్యాక పార్టీకొక ప్రధానమంత్రి తయారయ్యారు. ప్రధాని రేసులో రాహుల్‌గాంధీని సైతం వెనక్కునెట్టేసే ప్రయత్నాలు బలంగా జరుగుతున్నాయి. చంద్రబాబు జాతీయ రాజకీయాలలో వేలుపెట్టక ముందు ఎన్డీఏ, యూపిఏ కూటములు మాత్రమే వున్నాయి. బీజేపీని వ్యతిరేకించే పార్టీలన్నీ యూపిఏలో వున్నాయి. తటస్థంగా ఇంకొన్ని పార్టీలు వున్నప్పటికీ వాళ్ళు ఎన్నికల తర్వాత ఆనాటి పరిస్థితులను బట్టి ఏ కూటమికి మద్దతునివ్వాలన్నది నిర్ణయించుకుంటుంటారు. ఈ తటస్థ పార్టీలను మినహాయిస్తే మొన్నటి వరకు ఎన్డీఏనా, యూపిఏనా అన్నట్లు వాతావరణం నడిచింది. చంద్రబాబు వచ్చి దానిని కలబెట్టాడు. కాంగ్రెస్‌తో స్నేహం అంటూనే మూడో కూటమికి ప్రాణం పోసాడు. యూపిఏలో కొనసాగుతున్న పార్టీలను కూడా బయటకు లాగే ప్రయత్నం చేశాడు. ఒక రకంగా దేశ రాజకీయాలలో 1996నాటి వాతావరణం సృష్టించాడు. ఆరోజు కాంగ్రెస్, బీజేపీలకు సంపూర్ణ మెజార్టీ రాని స్థితిలో చంద్రబాబు రంగంలోకి దిగి అప్పటికప్పుడు తృతీయ ఫ్రంట్‌కు రూపకల్పన చేశాడు. బీజేపీని గద్దెనెక్కకుండా చేయాలనే టార్గెట్‌తో కాంగ్రెస్ మద్దతుతో యూనైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఫ్రంట్‌కు తొలి ప్రధానిగా దేవేగౌడను ఎంపిక చేశారు. ఆరోజు ప్రధానిగా చంద్రబాబుకు కూడా ఛాన్స్ వచ్చింది. కాని, ఆయన ఎంతో ముందుచూపుతో వద్దనుకున్నాడు. ఆరోజు ఆయన పిఎం అయ్యుంటే గట్టిగా ఓ సంవత్సరానికి దిగిపోయి వుండేవాడు. ఆ తర్వాత రాష్ట్ర రాజకీయాలలో కనుమరుగైవుండేవాడు. నాడి తెలిసిన వాడు కాబట్టే ప్రధానిగా వెళ్ళలేదు. ఏపి రాజకీయాలకే పరిమితమయ్యాడు. దేవేగౌడను దించి ఐ.కె.గుజ్రాల్‌ను ప్రధానిని చేయడంలో కూడా ఆరోజు చంద్రబాబు కీలకపాత్ర పోషించారు. అప్పట్లో తమ తమ రాష్ట్ర రాజకీయాలలో చంద్రబాబు, ములాయంసింగ్‌యాదవ్, లాలూప్రసాద్ యాదవ్, మాయావతి, మమత బెనర్జీ వంటి వాళ్ళు బిజీగా వున్నారు. కాబట్టి వాళ్లెవరూ అప్పుడు ప్రధాని పదవిపై ఆశపడలేదు. ఇప్పుడు పరిస్థితి అది కాదు. వయసుపై బడడం మూలంగా గాని, లేదా రాష్ట్ర రాజకీయాలను చూసుకోవడానికి వారసులుండడం వల్లనైతేనేమీ, రాష్ట్ర రాజకీయాల నుండి ఇక జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పాలనే కోరిక వల్లనైతేనేమీ చంద్రబాబుతో సహా మమతా, మాయావతి, శరద్‌పవార్, ములాయంసింగ్ వంటి నేతలంతా ప్రధానమంత్రి 'క్యూ'లో వున్నారు. చంద్రబాబు కలబెట్టనంత వరకు వీళ్లెవరికీ ప్రధాని పీఠంపై ఆశలు లేవు. చంద్రబాబే వాళ్ళలో ఆశలు రేకెత్తించాడు.

గత రెండు మూడు నెలల్లో చంద్రబాబు చేసిన రాజకీయం అంతా కూడా కాంగ్రెస్‌కు నష్టం కలిగించేదే! చంద్రబాబుతో జతకట్టబట్టే తెలంగాణలో ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. అంతటితో పోయిందా? తెలంగాణ ఎన్నికల విజయం తెచ్చిన ఊపుతో కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ అంటూ దేశ పర్యటన మొదలుపెట్టాడు. చంద్రబాబు పుణ్యమా అని ఎన్డీఏకు వ్యతిరేకంగా యూపిఏ కూటమితో కలిసి సాగాల్సిన పార్టీలన్నీ ఇప్పుడు చెల్లాచెదురవుతున్నాయి. రాహుల్ ఒక్కడే వుండాల్సిన ప్రధాని రేసులో ఆయనకు మరో అరడజను మంది తోడయ్యారు.

కాంగ్రెస్‌తో చేరి చంద్రబాబు చేసిందేమీ లేదు... యూపిఏలో వున్న పార్టీలను మూడో కూటమి పేరుతో బయటకు లాగి కాంగ్రెస్‌ను బలహీనపరిచాడు. ప్రధానిగా రాహుల్‌ను ఆయన ఇంతవరకు ఎక్కడా బలపరచలేదు. ఎన్నికల తర్వాతే కూటమి ప్రధాని అభ్యర్థిని నిర్ణయిస్తామంటున్నాడు. కాంగ్రెస్ అధిష్టానం ఇక్కడైనా తెలివి తెచ్చుకోవాలి. చంద్రబాబును నమ్ముకుంటే వాళ్ళు నిండా మునిగిపోవడం ఖాయం.

ఈరోజు కూటమి అంటున్న చంద్రబాబు ఎన్నికల తర్వాత పరిస్థితులను బట్టి, తన ప్రయోజనాలను బట్టి తిరిగి బీజేపీ గూటికి చేరినా ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు.

## రంగనాధుని దర్శనంతో పులకించిన భక్తజనం

### భక్తిశ్రద్ధలతో రాపత్తు ఉత్సవాలు

నెల్లూరు రంగనాయకులపేటలోని శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న రాపత్తు ఉత్సవాల్లో భాగంగా ఈనెల 23న స్వామివారు వైకుంఠద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నేత్రపర్వంగా ఊంజల్ సేవ నిర్వహించిన అనంతరం స్వామివారు రాపత్తు మండపంలో ప్రదక్షిణ ఉత్సవంలో ఊరేగారు. వేదపండితులు రాపత్తు శాత్తుముర్రై నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, మాజీ ధర్మకర్తలమండలి ఛైర్మన్ మంచికంటి సుధాకరరావు పర్యవేక్షణలో ఆలయ ప్రధానార్చకులు కిడాంబి జగన్నాధాచార్యులు ఉత్సవాన్ని జరిపించారు. భక్తులు విశేషంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## క్రిస్మస్ సందర్భంగా చర్చిలో అన్నదానం

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నెల్లూరులోని రైల్వేఫీడర్స్‌రోడ్డులో ఉన్న లోన్‌స్టార్ చర్చిలో ఈనెల 22న అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఐఎస్ బెనహర్‌బాబు క్రిస్మస్ సందేశాన్ని అందజేసి, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం చిన్నారులు శాంతాక్రజ్ వేషధారణలో అందరినీ అలరించారు.

## కన్నులపండువగా గోదాదేవి క్షేత్రోత్సవం

పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ క్షేత్రంలో ఈనెల 21న గోదాదేవి అమ్మవారి క్షేత్రోత్సవం కన్నులపండువగా జరిగింది. ధనుర్మాసంలో ప్రతి శుక్రవారం గోదాదేవి అమ్మవారికి ఇలా విశేష పూజలు క్షేత్రోత్సవం నిర్వహిస్తుంటారు. ఈ సేవల్లో భాగంగా శ్రీవారి ఆలయంలోని కల్యాణమండపంలో అమ్మవారిని కొలువుదీర్చి వివిధ రకాలైన పుష్పమాలికలతో శోభాయమానంగా అలంకరించి క్షేత్రోత్సవం నిర్వహించారు. ఆలయ ఇ.ఓ డి.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు.

## సోమేశ్వరుని సేవించుకున్న కమలానంద భారతి

ఉభయ తెలుగురాష్ట్రాల దేవాలయాల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కమలానంద భారతి స్వామీజీ దత్తజయంతి సందర్భంగా ఈనెల 22న జిల్లాలోని సోమశిలకు వచ్చి కామాక్షి సమేత శ్రీ సోమేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు శ్యామయ్య గురుకుల్ ఆయనను ఆలయ మర్యాదలతో స్వాగతించారు. ఆత్మకూరు సీమ బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి మేళ్ళచెరువు శివకుమారశర్మ, కోశాధికారి మురళీకృష్ణమాచార్యులు స్వామీజీ వెంట ఉన్నారు.




## చంద్రకూటమి పోరాటం... జగన్ ఆరాటం

లోక్‌సభ ఎన్నికలు తుఫాన్ వేగంతో ముందుకొస్తున్నాయి. నవ్యాంధ్ర రాష్ట్ర ఎన్నికలు కూడా అప్పుడే జరగనున్నాయి. మతిపోయిన బాబు కూటమి తెలంగాణలో చేతులు కాల్చుకుంది. నాలుగేళ్ళు మోడీతో చెలిమిచేసి, ఇప్పుడు కాంగ్రెస్‌తో కలిసి కూటమి కట్టి గబ్బుపట్టాడు. కాంగ్రెస్ గెలిచిన రాష్ట్రాలలో తన ఘనతని చెప్పుకుంటున్నాడు. కాంగ్రెస్ చెలిమిని తెలుగుదేశం వారే వ్యతిరేకిస్తున్నారు. అవినీతి వలన కూడబెట్టిన సొమ్ముతో ఓట్లను కొని గెలవాలనుకుంటున్నాడు. జగన్ ఇంకా మూర్ఖత్వంతో వున్నాడు. ఎన్నికలు ముంచుకొస్తుంటే జనవరి 9 దాకా యాత్ర చేస్తానంటున్నాడు. జగన్మోహన్ అన్ని జిల్లాల్లో బస్సు యాత్రలు మొదలుపెట్టాలి. చంద్రబాబు వ్యూహాల ముందు జగన్ చాలడు. కాబట్టి ఎన్నికల ప్రణాళికను పకడ్బందీగా రూపొందించుకోవాలి. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఆయన వెంటనే ప్రకటించాలి.

**వాస్తు రామచంద్ర, నెల్లూరు.**

## ఆర్భాటాలపై వున్న శ్రద్ధ.. ఆరోగ్యశ్రీపై ఏది?

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నాలుగున్నరేళ్ళ పాలనలో ఎన్ని వేలకోట్లు దుబారా చేసుంటాడో లెక్కేలేదు. సింగపూర్ రాజధాని డిజైన్‌లకని, విదేశీయాత్రలకని, పుష్కరాలకని, పండుగలకని, బోట్ రేస్‌లకని... ఇలా దండగ డబ్బులు ఎన్నో వున్నాయి. కాని ఆరోగ్యశ్రీ బకాయిలు మాత్రం 500 కోట్లు కట్టక పేదప్రజల ప్రాణాలతో ఆడుకోవడం దుర్మార్గం. దుబారా తగ్గిస్తే ఆరోగ్యశ్రీకి నిధులు ఇవ్వడం పెద్ద సమస్య కాదు. దివంగత నేత డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన అద్భుత పథకమిది. ఈ పథకం వల్లే కొన్ని లక్షల ప్రాణాలు కాపాడగలిగారు. చంద్రబాబు ఆర్భాటాలపై చూపిస్తున్న శ్రద్ధ కాస్త ఆరోగ్యశ్రీపై కూడా పెట్టాలి.

**ఎం.డి.నజీర్‌బాషా, నెల్లూరు.**

## షారూఖ్ సినిమాలు బ్యాన్ చేయాలి

బాలీవుడ్‌కు షారూఖ్‌ఖాన్‌ను బాద్‌షా చేసింది భారతీయ ప్రేక్షకులు. అతను సంపాదించిన ప్రతిరూపాయి భారతీయులదే! ఇక్కడ పుట్టి, ఇక్కడ తిండి తింటూ ఇక్కడ స్టార్ ఇమేజ్ అనుభవిస్తూ పాకిస్థాన్‌కు 45కోట్లు ఆర్థిక సాయం ప్రకటించాడు. ఇలాంటి వారిని ఏం చెయ్యాలి. ఈ 45కోట్లతో ఆయుధాలు కొని ఉగ్రవాదుల చేతికిచ్చి మళ్ళీ మన దేశం మీదకే ఉసిగొల్పుతారు. భారతదేశం పట్ల భక్తి, ప్రేమ ఉన్న వాళ్లెవరూ షారూఖ్‌ఖాన్ సినిమాలు చూడకూడదు.

**– సి.రాజీవి, నెల్లూరు.**

## కస్తూరిదేవికి ఇన్నేళ్ళకు మంచిరోజులు

గత వారం 'కస్తూరిదేవిలో అభివృద్ధి మొదలయ్యింది' అన్న వార్త చాలా సంతోషం కలిగించింది. 90సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ సంస్థ ఇన్నేళ్ళు అభివృద్ధికి దూరంగా ఉండడం బాధాకరం. ఇప్పటికైనా జి.వి.కె.రెడ్డి వంటి వదాన్యులు ముందుకు రావడం సంతోషకరం. నెల్లూరుజిల్లాలో మహిళా విద్యకి మణిహారంగా కస్తూరిదేవి విద్యాలయ సంస్థలని తీర్చిదిద్దుతామని జి.వి.కె.రెడ్డి ప్రకటించడం హర్షదాయకం. అనవసర వివాదాలతో సంస్థ అభివృద్ధిని అడ్డుకోకుండా అందరూ జి.వి.కె.రెడ్డికి సహకరించి చారిత్రాత్మక సంస్థను ముందుకు నడిపిస్తే బాగుంటుంది. మా అమ్మ ఈ స్కూల్లోనే చదువుకుంది. ప్రభుత్వోద్యోగిగా ఉన్నతస్థానానికి వెళ్లి ఇటీవలే పరమపదించింది. తానెప్పుడూ కస్తూరిదేవి గురించే మాకు చెప్తుండేది. బాలికల కోసం ఆరోజుల్లోనే మంచి వసతులతో ఏర్పడ్డ విద్యా సంస్థగా కస్తూరిదేవిని ఆమె తలచుకుంటూ వుండేది. మొత్తానికి ఈ సంస్థకు ఇప్పుడు మంచిరోజులు రావడం ఆనందదాయకం. మా అమ్మ వుండివుంటే ఎంత సంతోషించేదో!

**– ఎ.జయంతిరెడ్డి, కాలిఫోర్నియా, యుఎస్ఏ**

# బీజేపీతో ఎవరికో బీపీ




భారతీయ జనతాపార్టీ... నెల్లూరుజిల్లాలో మనుగడ కోసం ఆరాటపడుతున్న పార్టీ. ప్రతి ఎన్నికలలోనూ పొత్తులతోనో, ఒంటరిగానో పోరాడుతున్న పార్టీ.




బీజేపీ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు జిల్లా రాజకీయ చరిత్రను పరిశీలిస్తే ఆ పార్టీ ఒకే ఒకసారి ఒక శాసనసభలో విజయం సాధించింది. అది కూడా 1983లో అంతటి ఎన్టీఆర్ ప్రభంజనంలో కూడా ఉదయగిరి అసెంబ్లీ నుండి ఆ పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఉపరాష్ట్రపతి యం.వెంకయ్య నాయుడు విజయం సాధించి వున్నారు. 1978లో ఇదే ఉదయగిరి నుండి ఆయన జనసంఘ్ అభ్యర్థిగా గెలిచి వున్నారు. నెల్లూరు జిల్లాలో బీజేపీకి తొలిగెలుపు 1983లో ఉదయగిరిదే! మరి నేటి పరిస్థితులు చూస్తుంటే చివరి గెలుపు కూడా అదే అవుతుందా అనే అనుమానాలు రాకమానవు.

అయితే బీజేపీ గెలిచినా గెలవకున్నా ప్రతి నియోజకవర్గం లోనూ ఆ పార్టీకి అభిమానులున్నారు. కార్యకర్తలున్నారు. నియోజకవర్గాలను బట్టి 2వేల నుండి 10వేల వరకు ఓట్లు తెచ్చుకునే సామర్థ్యం కూడా ఆ పార్టీకి వుంది. సొంతంగా బీజేపీ జిల్లాలో ఏ నియోజకవర్గంలోనూ గెలవలేకపోవచ్చు. కాని, ప్రధాన పార్టీలను ప్రభావితం చేసే విధంగా ఓట్లు చీల్చగల అవకాశం మాత్రం ఆ పార్టీకి వుంది. 1983 నుండి కూడా నాలుగుసార్లు టిడిపితో పొత్తు పెట్టుకునే ఆ పార్టీ ఎన్నికలకుపోయింది. తెలుగుదేశం పొత్తు ఆ పార్టీకి ఎప్పుడూ కలిసిరాలేదు. ఒక్కసారి కూడా ఆ పార్టీ గెలవలేదు. కనీసం సొంతంగా జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో పోటీ చేసివున్నా... బీజేపీ వాళ్ళు తమ పార్టీకి తాము ఓట్లేసుకుంటుండేవాళ్ళు.

2014లో టిడిపితో పొత్తు పెట్టుకుని పోటీ చేసిన బీజేపీ వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే ఎన్నికలకు వెళ్లే అవకాశముంది. ఆ పార్టీతో టిడిపి తెగదెంపులు చేసుకోవడం తెలిసిందే! వైసిపితో పొత్తుకు అవకాశం వుందిగాని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ప్రకటించకపోతే జగన్ ఆ పాపం చేయడు. ఏపికి ప్రత్యేకహోదాతో పాటు విభజన వరాలను కూడా మోడీ ఇచ్చేస్తే అప్పుడు బీజేపీ – వైసిపి పొత్తు పొడసూపే అవకాశముంది.

కాని, మోడీ అవేవీ ప్రకటించకపోతే బీజేపీకి ఒంటరి పోరాటం తప్పదు. అప్పుడు ఈ జిల్లాలోని 10 అసెంబ్లీలలోనూ బీజేపీ అభ్యర్థులు నిలబడతారు. ప్రతి నియోజకవర్గంలోనూ అభ్యర్థి శక్తిని బట్టి ఓట్లు చీలుతాయి. బీజేపీ గనుక బలహీన అభ్యర్థులను రంగంలోకి దించితే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా వైసిపి లాభపడుతుంది. సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, దువ్వూరు రాధాకృష్ణారెడ్డి, పి.సురేంద్రరెడ్డి, దినేష్‌రెడ్డి లాంటి ఓ రకమైన గట్టోళ్లను దించితే వైసిపికి పడాల్సిన ఓట్లకు గండిపడే అవకాశముంది.



ఎన్నికలలోపు పూర్తి చేయకుంటే...

# నారాయణకు నష్టమే!

రాబోయే ఎన్నికల్లో నెల్లూరు నగరం నుండి మంత్రి నారాయణ పోటీ చేస్తాడంటున్నారు. నగరం పరిధిలో చూస్తేనా జనం ప్రభుత్వాన్ని దుమ్మెత్తి పోస్తున్నారు. భూగర్భడ్రైనేజీ పేరుతో రోడ్లన్నీ ధ్వంసం చేసి వున్నారు. ఈ పనులన్నీ ఎప్పటికి పూర్తవుతాయో చెప్పలేకుండా వున్నారు. రూరల్ పరిధిలో కంటే కూడా నగర నియోజకవర్గం పరిధిలోనే పగులగొట్టిన రోడ్ల ప్రభావం ఎక్కువగా వుంది. రూరల్ నియోజకవర్గంలో నగర పరిధి తక్కువ. వున్నంత వరకు రోడ్లు కొంచెం విశాలంగానే వున్నాయి. దీంతో ఒక వైపు రోడ్లను తవ్వినా జనం ఎలాగోలా సర్దుకుని పోతున్నారు. రూరల్ నియోజకవర్గ పరిధిలో తవ్విన రోడ్లను మరమ్మతులు చేయడం కొంత తొందరగానే జరుగుతోంది.

నగర నియోజకవర్గ పరిధిలో పరిస్థితి ఇలా లేదు. పాత కాలం ప్రాంతాలు ఎక్కువ. వీధులు ఇరుకుగా వుంటాయి. ఇలాంటి వీధుల్లో భూగర్భడ్రైనేజీ కోసం వున్న రోడ్లన్నింటిని తవ్వేసారు. తవ్విన రోడ్లతో ఆ వీధుల్లో నడవడమే కష్టంగా వుంటోంది. ఇక బైక్‌లు, కారులు వంటివి పోయినప్పుడు ఇంకెంత నరకంగా వుంటుందో... స్టోన్‌హౌస్‌పేట, సంతపేట, రంగనాయకులపేట, నవాబుపేట, ఉస్మాన్‌సాహెబ్ పేట, ఏసి నగర్, బాలాజీనగర్ ప్రాంతాల్లో రోడ్లు చాలా అధ్వాన్నంగా తయారయ్యాయి. ప్రజలకు నరకం చూపిస్తున్నాయి. ఎన్నికలకు రెండుమూడు నెలల ముందే వీటిని సరిచేయకపోతే నగర నియోజకవర్గ ప్రజల ఆగ్రహాన్ని అధికారపార్టీ వాళ్ళు ఓటు రూపంలో చూడాల్సి వస్తుంది.

సోమిరెడ్డి సమక్షంలో..

# 'దేశం'లోకి వలసలు!



ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం పంచాయితీలోని లింగాయపాలెం గ్రామంలో 20 కుటుంబాల వారు ఈ నెల 23వ తేదీన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. సోమిరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పి.మధుబాబు, పి.సాయికృష్ణ, పి.భార్గవ్, పి.రాజశేఖర్, పి.వంశీ, పి.గాంధీ, పి.ప్రభు, మణి, నరేష్, శ్రీహరి తదితరులున్నారు.

అలాగే 24వ తేదీన వెంకటాచలం మండలంలోని కసుమూరు బిసి కాలనీలో 70 కుటుంబాలు, దర్గావీధి ప్రాంతంలో మరో 78కుటుంబాల వారు మంత్రి సోమిరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు.








# 'గాజు గ్లాసు'తో ప్రజల్లోకి వెళతాం

**- చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి**

2019 ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుతో ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజల్లోకి వెళతామని జనసేన పార్టీ జిల్లా నాయకులు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి అన్నారు. ఈనెల 24 న నెల్లూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ జనసేన పార్టీకి ఎన్నికల గుర్తుగా గాజు గ్లాసు గుర్తు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. మహిళా సంక్షేమం, రైతుల శ్రేయస్సు, యువత, సామాన్య ప్రజల అభివృద్ధి కోసం ప్రీ మేనిఫెస్టోను తమ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ రూపొందించారని, ప్రజలు తమ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'పెరసం'కు కొత్త కార్యవర్గం



పెన్నా రచయితల సంఘం (పెరసం) కొత్త కార్యవర్గ ఎన్నిక ఈనెల 26న నెల్లూరు ప్రజాసైన్స్ వేదిక కార్యాలయంలో జరిగింది. అధ్యక్ష్యునిగా మోపూరు పెంచలనరసింహం, ప్రధాన కార్యదర్శిగా అవ్వారు శ్రీధరబాబు, గౌరవాధ్యక్షునిగా గంగిశెట్టి శివకుమార్; గౌరవ సలహాదారుగా యలమందయ్య, కోశాధికారిగా సులోచన, కార్యనిర్వాహక కార్యదర్శులుగా గోవిందరాజు సుభద్రాదేవి, వల్లపు రాము, రమేష్‌బాబు, నల్లు రమేష్, అన్నం శ్రీకృష్ణ, ఉపాధ్యక్షులుగా గాయత్రీదేవి, నాగేంద్ర, అల్లాడి వేణుగోపాల్, సుమలత, అనూరాధ రామకృష్ణ, అన్నపూర్ణ సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు.

# సెకండ్ ఇన్నింగ్స్‌కు శ్రీకారం చుట్టిన కొమ్మి

**● ఒకే ఒరలో రెండు కత్తులు ఇమిడేనా? ● కృష్ణయ్యతో లక్ష్మయ్య కలిసేనా..?**



**తెలుగు సినిమాలలో యాక్టర్స్‌కు పలు ఇన్నింగ్స్ వుంటాయి. మొదట హీరో, హీరోయిన్‌లుగా వెలుగుతారు. వెలుగు తగ్గాక తెరపై కొంతకాలం కనుమరుగవుతారు. ఆ తర్వాత మళ్లీ ప్రత్యక్షమవుతారు. అయితే ఈసారి హీరో, హీరోయిన్‌లుగా కాదు... హీరోలకు తండ్రులుగా, హీరోయిన్‌లకు తల్లులుగా, అత్త, మామలుగా... దీనిని సెకండ్ ఇన్నింగ్స్ అంటారు. మూడో ఇన్నింగ్స్ అన్నది తాత, అవ్వల రూపంలో వుంటుంది. ప్రస్తుతం జయసుధ వంటి నటీమణి చేస్తున్న క్యారెక్టర్లన్న మాట...**

సినిమాలలో వున్నట్లే రాజకీయాలలోనూ అనేక ఇన్నింగ్స్‌లు వుంటాయి. నెల్లూరు జిల్లాలో వున్న ప్రస్తుత రాజకీయ నాయకులలో కొందరు ముప్పైనలభై ఏళ్ళ నుండి సుదీర్ఘ ఇన్నింగ్స్ ఆడుతుంటే కొందరు సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టారు. ఇంకొందరు మూడో ఇన్నింగ్స్ కూడా ఆడుతున్నారు. ఇప్పుడు ఆ సెకండ్ ఇన్నింగ్స్ ఆడడానికి రెడీ అయిన నాయకుడే మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు. ఒకప్పుడు ప్రజలే చందాలు ఇచ్చి గెలిపించుకున్న ప్రజానాయకుడు.

జిల్లా రాజకీయాలలో అందరికీ సుపరిచితుడు కొమ్మి లక్ష్మయ్య. చేజర్ల మండలాధ్యక్షుడు స్థాయి నుండి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగాడు. 1994లో ఆత్మకూరు అసెంబ్లీ నుండి తెలుగుదేశం ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన 1999లో మాత్రం పంతంపట్టి తన మీద ప్రతీకారం తీర్చుకోవడానికి రాజకీయాలలోకి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి బొల్లినేని కృష్ణయ్య చేతిలో ఓడిపోయాడు. 2004లో టిడిపి టిక్కెట్ రాక ఇండిపెండెంట్‌గా పోటీ చేసి బీజేపీ అభ్యర్థి, తన ప్రత్యర్థి అయిన కృష్ణయ్యపై గెలుపొందాడు. అయితే 2009 ఎన్నికలకు మళ్ళీ తెలుగుదేశంలో దూరిపోయి ఆత్మకూరు నుండి ఆ పార్టీ అభ్యర్థిగా నిలబడ్డాడు. కాంగ్రెస్ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. తదనంతరకాలంలో జగన్ స్థాపించిన వైసిపిలో చేరి 2014 ఎన్నికల్లో వెంకటగిరి నుండి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పొందారు.

2014లో వెంకటగిరిలో ఓడిపోయింది మొదలు... ఇప్పటివరకు ఆయన రాజకీయాలకు దూరంగా వుంటూ వచ్చారు. అటు వైసిపికి దూరమయ్యారు. తెలుగు దేశానికీ దగ్గర కాలేదు.

అయితే ఆనం రామనారాయణరెడ్డి ఇటీవల తెలుగుదేశం నుండి వైసిపిలో చేరాక, తెలుగుదేశం నాయకులకు మళ్ళీ కొమ్మి లక్ష్మయ్యనాయుడు, బొల్లినేని కృష్ణయ్యలు గుర్తొచ్చారు. ఆత్మకూరును కనిపెట్టుకుని వున్న గూటూరు కన్నబాబును పక్కకు తోసేసి ఆత్మకూరు తెలుగుదేశం అభ్యర్థిగా బొల్లినేని కృష్ణయ్యను బ్రతిమలాడి ప్రచారంలోకి తెచ్చారు. ఇక బొల్లినేని బలమైన మద్దతుదారులు కూడా కావాలి కదా... అందుకే కొమ్మి లక్ష్మయ్యను కూడా ట్రాక్‌లోకి తెచ్చారు. ఆత్మకూరులో తెలుగుదేశం అభ్యర్థి కోసం పనిచేసేలా ఆయనను ఒప్పించారు. ఇటీవల జిల్లా మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పి.నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర, మాజీమంత్రి ఆదాల ప్రభాకర్ రెడ్డిలు కొమ్మి లక్ష్మయ్యను తీసుకెళ్ళి సీఎం చంద్రబాబుతో మాట్లాడించారు. చంద్రబాబుతో మాట్లాడాక కొమ్మి హుషారుగానే కనిపిస్తున్నాడు. ఉత్సాహంగానే సెకండ్ ఇన్నింగ్స్‌కు సిద్ధమవుతున్నాడు. కృష్ణయ్య గెలుపు కోసం రేపు ఆత్మకూరు నియోజకవర్గంలో కొమ్మి లక్ష్మయ్య పని చెయ్యాలి. ఒకే ఒరలో రెండు కత్తులు ఇముడుతాయో లేదో రేపు చూద్దాం...! రాజకీయాలలో ఏదైనా సాధ్యమే కాబట్టి ఇమిడినా ఇమడొచ్చు!


# సిఎంఆర్ డ్రాలో పాల్గొన్న అనిల్



వస్త్ర ప్రపంచం, బంగారు ఆభరణాల విక్రయాల్లో సింహపురి ప్రజల మనసులను దోచుకుంటున్న చందన, సీఎంఆర్‌లో క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతి పండుగల ఆఫర్లలో భాగంగా డైలీ డ్రాలు, వీక్లీ డ్రాలను నిర్వహిస్తున్నారు. రెండో వీక్లీ డ్రాను ఈనెల 23న నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ చేతుల మీదుగా తీయగా అల్లూరుకు చెందిన సూర్యకుమార్ బైక్ విజేతగా నిలిచారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎమ్మార్ సంస్థలు తక్కువ ధరలకే వస్త్రాలు, బంగారు ఆభరణాలను ఇవ్వడమే కాకుండా పండుగలకు బహుమతులు ఇవ్వడం ఆనందదాయకమన్నారు.

సీఎంఆర్ అధినేత మావూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ రూ 3 వేల బంగారు ఆభరణాలు, రూ 500 వస్త్రాల కొనుగోలుపై కూపన్లు ఇస్తూ డ్రాలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్నామన్నారు. నగర డిప్యూటి మేయర్ ముక్కాల ద్వారకానాథ్, కార్పొరేటర్ రూప్ కుమార్ యాదవ్, మోపూరు పెచలయ్య, శైలేష్, మేనేజర్ వాసు పాల్గొన్నారు.



# రూరల్‌కు పెళ్లకూరు...?



***నెల్లూరుజిల్లాలో తెలుగుదేశం శ్రేణులకు మింగుడుపడని నియోజకవర్గం నెల్లూరు రూరల్. ఎందుకంటే ఈ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై పార్టీ నాయకత్వంలో స్పష్టత లేదు. 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగి నెల్లూరురూరల్ నియోజకవర్గం ఏర్పడ్డాక జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ తెలుగుదేశం ఇక్కడ పోటీ చేయలేదు. 2009లో సిపిఎంకు, 2014లో బీజేపీకి పొత్తులో భాగంగా ఈ సీటును వదిలేయడంతో ఇక్కడ ప్రజలకు సైకిల్ గుర్తు పాతదైపోయింది. కాబట్టే ఖచ్చితమైన బలంపై అంచనా లేదు. మిగతా నియోజకవర్గాలలో పరిస్థితి అది కాదు. గెలిచినా, ఓడినా పార్టీ బలం ఏ స్థాయిలో వుందో ఖచ్చితంగా తెలుస్తుంది.***

నెల్లూరురూరల్‌లో తెలుగుదేశంకు వచ్చిన సమస్య గత రెండు ఎన్నికల్లో పోటీ చేయకపోవడం ఒకెత్తయితే, 2014లో గెలిచిన వైసిపి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రజల్లో బలంగా పాతుకు పోవడం. సిటింగ్ ఎమ్మెల్యే పట్ల ప్రజల్లో వ్యతిరేకత వుందనుకుంటే తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేయడానికి ఎవరైనా ముందుకొస్తారు. కాని, ఇక్కడ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి గెలిచినప్పటి నుండి జనంలోనే వుంటున్నాడు. నియోజకవర్గంలోని ఇల్లిల్లు ఒకటికి నాలుగుసార్లు తిరిగాడు. రాజకీయంగా శ్రీధర్‌రెడ్డిని మోటుకోవాలంటే కష్టమే! ఇక అతనిని గట్టిగా ఢీకొట్టడానికి వున్న ఆధారం డబ్బు. అయితే తనపై తెలుగుదేశం ఈ అస్త్రాన్ని ప్రయోగిస్తుందని తెలుసుకాబట్టే దాని ప్రభావం ప్రజలపై పడనంతగా నాలుగున్నరేళ్లుగా కష్టపడుతున్నాడు.

నెల్లూరురూరల్‌లో వైసిపి స్ట్రాంగ్... ఎమ్మెల్యే స్ట్రాంగ్ అనే అభిప్రాయం బలంగా వుంది. కాబట్టే పెద్ద నాయకులెవరూ ఈ నియోజకవర్గంపై ఆసక్తి చూపడం లేదు. నాలుగేళ్ల నుండి ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి కూడా నెల్లూరు లోక్‌సభ లేదా కోవూరు, కావలి అసెంబ్లీలవైపు చూస్తున్నాడు గాని రూరల్‌లో దిగడానికి సిద్ధపడడం లేదు.

ఈ దశలోనే అనూహ్యంగా నెల్లూరు రూరల్‌కు పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి పేరు తెరమీదకొచ్చింది. పెళ్లకూరు కోవూరు సీటును ఆశిస్తున్నాడు. 2014లోనే ఆయనకు కోవూరు సీటు మిస్సయ్యింది. అప్పటికప్పుడు పార్టీలో చేరిన పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి సీటివ్వడంతో పెళ్లకూరుకు నిరాశ ఎదురైంది. కాని, ఈసారి మాత్రం ఎన్నికల బరిలో నిలబడాలనే పంతంతో వున్నాడు. కోవూరు నియోజకవర్గంలో ఆయన చాపక్రింద నీరులా చొచ్చుకుపోతున్నాడు. అయితే అకస్మాత్తుగా సీన్ మారింది. తన కుమార్తె వివాహానికి చంద్రబాబును ఆహ్వానించడానికి వెళ్లిన పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డికి ఆయన నెల్లూరు రూరల్‌ను ఆఫర్ చేసాడని సమాచారం.

పెళ్లకూరును రూరల్‌కు మళ్లిస్తే చంద్రబాబుకు రెండు సమస్యలకు పరిష్కారం దక్కినట్లవుతుంది. ఒకటి కోవూరు పోలంరెడ్డికి లైన్‌క్లియర్ చేయడంతో పాటు పెళ్లకూరు నుండి అసమ్మతి ముప్పు లేకుండా చూడొచ్చు. రెండోది నెల్లూరు రూరల్‌కు ఒక గట్టి అభ్యర్థిని నిలబెట్టినట్లవుతుంది. చంద్రబాబు స్కీం బాగానే వుంది. అయితే ఇక్కడో ట్విస్ట్ వుంది. ఒకవేళ ఆదాల రూరల్ నుండి పోటీ చేయడానికి సంసిద్ధమయ్యే పక్షంలో పార్టీ తొలి ప్రాధాన్యత ఆదాలకే ఇస్తుంది!




# కరువునే కానుకగా ఇచ్చి వెళ్తోంది!

***ప్రతి సంవత్సరంలో శీతాకాలం, ఎండాకాలం, వర్షాకాలం వుంటుంటాయి. 2018లో మాత్రం ఎండాకాలం, కొంత శీతాకాలం మాత్రమే చూసాం. వర్షాకాలం అన్నదే లేకుండా ఈ ఏడాది ముగియబోతోంది. నెల్లూరుజిల్లా చరిత్రలో 2018 ఒక దారుణమైన సంవత్సరంగా నమోదు కాబోతోంది. ఈ జిల్లాకు కరువును వదిలి వెళ్లిపోతున్న సంవత్సరం ఇది!***

ఇక ఆశలు లేవు... డిసెంబర్ చివరికొచ్చేసాం. రెండే రెండు రోజుల్లో 2019లోకి అడుగుపెట్టబోతున్నాం... చలి కూడా బాగానే వుంది. కాబట్టి ఇక వర్షాలపై ఆశలు పూర్తిగా అడుగంటాయి. ఈ ఏడాది జిల్లాలో వర్షపాతం దారుణాతి దారుణంగా వుంది. జిల్లాలో అసలు వర్షాలే లేవు. జనవరిలో మొదలైన ఎండలు నవంబర్ దాకా కాసాయి. నైరుతి ఋతుపవనాల వల్ల జిల్లాలో ఎప్పుడూ వర్షాలు పడవు, కనీసం ఈశాన్యంలో అయినా పడతాయా అని చూస్తే అప్పుడు కూడా పడలేదు. జోరుగా వర్షాలు కురిసే చిత్త, స్వాతి కార్తెల్లో కూడా మిడిమేళంగా ఎండలు కాశాయి. నవంబర్, డిసెంబర్ నెలలకల్లా భారీగా వర్షాలు పడి చెరువులు, బావులు, కుంటలు నిండిపోవాలి. భూగర్భ జలాలు పెరగాలి. డిసెంబర్‌లో జిల్లాలో దాదాపు 15లక్షల ఎకరాలలో నాట్లు పడాలి. కాని ఈ సంవత్సరం అంత సీన్ లేకుండా పోయింది. సోమశిలలో 30టిఎంసీల నీళ్లున్నాయి. మొదటి కారుకు 5లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లివ్వగలమని అంటున్నారు. సాగునీళ్ళకే కాదు, తాగునీళ్ళకు కూడా రేపు వచ్చే సంవత్సరమంతా సోమశిల జలాలే దిక్కు. కనీసం డెల్టాలో కొంతవరకు విస్తీర్ణం సాగుకు సోమశిల నీళ్లన్నా వున్నాయి. మెట్ట ప్రాంత మండలాల పరిస్థితైతే ఇంకా ఘోరం. వర్షాలన్నా పడితే మినుము, పొగాకు, పెసర, వేరుశెనగ వంటి పంటలన్నా వేస్తారు. ఇప్పుడు ఆ పంటలు కూడా లేవు. పొలాలు బీళ్ళుగా వున్నాయి. ఉదయగిరి ప్రాంతంలో మొన్న నవంబర్‌లోనే ట్యాంకర్లను పెట్టి మంచినీళ్ళు సరఫరా చేశారు. ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో ఆ తాగునీటి సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చబోతున్నాయి. మొత్తంగా చూస్తే వర్షాలు లేని దెబ్బకు కరువుతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకబోతున్నాము.

# వ్యవసాయానికి అధికసాయం



బయోల్యాబ్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సోమిరెడ్డి

ఈ నెల 24వ తేదీన నెల్లూరు రైల్వేఫీడర్స్ రోడ్డులోని వ్యవసాయ శాఖ జెడి కార్యాలయ ప్రాంగణంలో కోటి 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న బయోల్యాబ్‌కు వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. రాష్ట్రంలోని వ్యవసాయ కళాశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం గత నాలుగేళ్ళలో 380కోట్లు ఖర్చు పెట్టామన్నారు. వ్యవసాయ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చామని, క్షేత్రస్థాయిలో రైతులకు సూచనలు, సలహాలు అందించేందుకు 4వేల ఎంపిఇఓ పోస్టులను భర్తీ చేసామని చెప్పారు. రాష్ట్రంలోని కరువు పరిస్థితుల దృష్ట్యా ఇప్పటివరకు 3300 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరిగింది. మరో 1800కోట్లు త్వరలో విడుదల కాబోతున్నాయి. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారమే నాలుగేళ్లలో 10.5శాతం వృద్ధి రేటుతో దేశంలో అగ్రగామిగా వున్నాం. వ్యవసాయ పరికరాల కోసం 3లక్షల మంది రైతులు నమోదైతే అందులో 2లక్షల మంది ఏపి రైతులే వుండడం విశేషం. ఆర్థిక ఇబ్బందులున్నా కూడా ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులను ఆదుకోవడంలో దక్షిణభారతదేశంలో అన్ని రాష్ట్రాలకన్నా మనమే ముందున్నామని సోమిరెడ్డి చెప్పుకొచ్చారు.


శుభాకాంక్షలు 2019

మా అభివృద్ధికి కారకులైన
శ్రీ చెరుకుపల్లి పిచ్చిరెడ్డి గారి ఆశీస్సులతో
వారి కుటుంబసభ్యుల సహకారంతో
మాకు అండగా నిలుస్తూ, అనునిత్యం ప్రోత్సహిస్తూ...
వ్యాపారంలో మమ్మల్ని ముందుకు నడిపిస్తున్న
మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు
2019 నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.



- షేక్ రియాజ్‌బాషా

RIYAZ
Hyderabad Lighting House & Hirers
All varieties of Calcutta Pandals & Green Mats
C.P.R Kalyana Mandapam, Magunta Layout, Nellore - 3.
Cell: 93464 55212, 94402 76032

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

Mayuri Restaurant
MULTICUISINE
Pogathota, Nellore
☎ 2329601, 2349679

INDIAN
CHINESE
TANDOORI
MEALS
NELLORE DUM BIRIYANIES
ICE-CREAMS

Carry Home
For HOME DELIVERY
CALL - 2336889

We undertake OUT-DOOR CATER

Venkataramana Vilas
Padmavathi Fast Foods
HIGH QUALITY PURE VEGETARIAN
TIFFIN, COFFEE, MEALS, ICE-CREAMS & COOL DRINKS
POGATHOTA, NELLORE. ☎ 2328659, 2349677

# నెల్లూరు కబుర్లు

## కొత్త సంవత్సరానికి ముస్తాబు

ఇంకో రెండురోజుల్లో 2018లో నుండి 2019లోకి అడుగు పెట్టబోతున్నాం. కొత్త సంవత్సరం అన్నది మన సాంప్రదాయ పండుగ కాకపోయినా దానిని వేలంవెర్రిగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ముఖ్యంగా కొత్త సంవత్సరం అంటేనే వివిధ వ్యాపారవర్గాలకు పండుగ. డిసెంబర్ 31వ తేదీ అయితే మందు, మాంసాహారాలతో విందులు ఆరగిస్తూ, చిందులు తొక్కుతూ జనం తమదైన పైత్యాన్ని ప్రదర్శిస్తుంటారు. డిసెంబర్ 31ని దృష్టిలో పెట్టుకుని వైన్‌షాపులవాళ్ళు, బార్ల యాజమాన్యాలు మద్యం నిల్వలను సిద్ధంగా వుంచుకున్నాయి. రెస్టారెంట్లవాళ్ళు కూడా ప్రత్యేక ఆఫర్లతో నాన్‌వెజ్ ఆహార పదార్ధాలను అందించడానికి సిద్ధంగా వున్నారు.

అలాగే జనవరి 1వ తేదీ కోసం బేకరీలు, స్వీట్స్ షాపులు, పూలకొట్లు వాళ్ళు తమతమ ఉత్పత్తులను సిద్ధంగా వుంచుకుంటున్నారు. కరువు రాని, కాటకాలు రాని, ఏ పండుగ జరుపుకున్నా జరుపుకోకపోయినా మనవాళ్ళు కొత్త సంవత్సరం వేడుకలను మాత్రం ఘనంగానే జరుపుకుంటుంటారు.

## పోలీస్ అంటే.. ఇలా ఉండాలి!

### నిరుపేద శవానికి అంత్యక్రియలు చేసి మానవతను చాటుకున్నారు



పోలీసులంటేనే సహజంగా అందరూ భయపడతారు. వారు కఠినంగా ఉంటారని అందరూ అనుకుంటుంటారు.

అయితే, పోలీసుల్లోనూ మానవత్వం పరిమళిస్తుంటుందని, వారికీ మనసు–మమత–మానవత ఉంటాయని నిరూపిస్తూ నగరంలోని సంతపేట పోలీసులు నిరూపించుకుని స్థానికుల ప్రశంసలు అందుకుంటున్నారు. నగరంలోని పెన్నావారధి వద్ద నివసిస్తున్న రమేష్ అనే ఒక నిరుపేద చలిజ్వరంతో తీవ్ర అస్వస్తతకు గురై ఈనెల 20న మృతిచెందాడు. ఇంటి యజమాని మృతితో విషాదానికి గురైన ఆయన భార్య లక్ష్మి స్థానికులకు ఈ విషయాన్ని చెప్పడంతో, వారు సంతపేట పోలీసులకు తెలియజేశారు. పోలీసులు వెంటనే మునిసిపల్ సిబ్బందికి ఈ సమాచారం తెలియజేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో, ఎవరూ లేని ఆ నిరుపేద మృతదేహానికి తామే అంత్యక్రియలు చేసి తమ మాన వత్వాన్ని నిరూపించుకున్నారు. సంతపేట పోలీస్ కానిస్టేబుళ్ళు నరహరి, వేణు, రఘు ఎంతో ఆత్మీయంగా వ్యవహరించి తన భర్త శవానికి అంత్యక్రియలు చేసి పుణ్యం కట్టుకున్నారంటూ లక్ష్మి కన్నీళ్ళతో వారికి తన కృతజ్ఞతలు తెలియజేసింది. శెభాష్ పోలీసులూ!...పోలీసులంటే ఇలా ఉండాలి అని నిరూ పించుకున్న మీకు 'లాయర్' అభినందనలు!...





ద్వితీయ వర్ధంతి



కష్టాలను, దు:ఖాలను దిగమింగి..
మాకు సంతోషాన్ని పంచి
మమ్మల్ని కంటికి రెప్పలా
చూసుకున్న మా మాతృమూర్తి

శ్రీమతి జమిలి రాజ్యలక్ష్మి గారు
(W/o. జమిలి జ్వాలాంజనేయులు)
స్వర్గస్తురాలై రెండేళ్ళు గడుస్తున్నా.. మా వెంటే వుంటూ
మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నారనే భరోసాతో...
ఆ పుణ్యమూర్తిని స్మరించుకుంటూ...

కుమార్తె - అల్లుడు
వేమా జ్యోతి - శేషగిరి రావు
మనుమళ్ళు, మనుమరాళ్ళు
యశ్వంత్, దేదీప్య,
హితేష్, చిరంజీవి
పర్ణికశ్రీ

కుమారులు - కోడళ్ళు
సత్యనారాయణ - వెంకట అనూష
శివకృష్ణ - లక్ష్మీప్రసన్న
సుందర గణేష్
ఆడబిడ్డ: గర్రె మాణిక్యమ్మ
మరియు కుటుంబసభ్యులు


## నెల్లూరు... ఇలా డెవలప్ అయ్యింది




బెంగుళూరు, హైదరాబాద్ వంటి మహానగరాలలో అమ్మాయిలు వైన్‌షాపులలోకి వెళ్లి మద్యం కొనుగోలు చేస్తుంటారు. నెల్లూరులో మహిళలు కూరగాయలు మార్కెట్‌కెళ్లి కూరగాయలు కొన్నంత సులభంగా అక్కడ మద్యం కొంటుంటారు. అక్కడది పెద్ద విచిత్రం కూడా కాదు. ఎందుకంటే అన్ని రాష్ట్రాల వాళ్ళు, ఇతర దేశస్థులు కూడా ఆ నగరాలలో వుంటుంటారు కాబట్టి మహిళలకు అది కామన్. కాని, నెల్లూరు మహానగరం కాదు, ఇది పల్లెటూరుకు ఎక్కువ నగరానికి తక్కువ అన్నట్లుగా వుంటుంది. ఇలాంటి ఊరులో కూడా అమ్మాయిలు ధైర్యంగా వైన్‌షాపుల వద్దకు వెళ్లి మద్యం సీసాలు కొంటున్నారు. దీన్నిబట్టి అర్ధమయ్యేదేంటంటే అభివృద్ధిలో కాకపోయినా ఇలాంటివాటిలో నెల్లూరు మహానగరాలతోనే పోటీ పడే విధంగా సిటీకల్చర్ పెరిగిందని!

## విఆర్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం



నెల్లూరులోని విఆర్ హైస్కూల్‌లో 1962లో 12వ తరగతి చదివిన పూర్వవిద్యార్థుల సమావేశం ఈ నెల 23న రోటరీ ఆడిటోరియం నందు జరిగింది. పూర్వవిద్యార్థులందరూ ఆత్మీయంగా పలుకరించుకుని గత స్మృతులను జ్ఞాపకం చేసుకున్నారు. ఎవరెవరు ఏం చేస్తున్నారు, కుటుంబ విశేషాలు చర్చించుకున్నారు. ఈ సమావేశంలో బాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ పిట్టి ప్రసాద్, పి.సత్యనారాయణ, రవిసుందరరాజన్, సుబ్బారావు మరియు 40మంది దాకా పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీరాముడు.. సకల సద్గుణశోభితుడు

### - విద్వాన్ కోట రాజశేఖర్ అవధాని



శ్రీరామచంద్రుడు సకల సద్గుణశోభితుడు, పితృవాక్పరిపాలకుడని, అంతేకాక ఎంతో గురుభక్తి కలవాడని ప్రముఖ అవధాని.. విద్వాన్ కోట రాజశేఖర్ అన్నారు. స్థానిక బాలాజీనగర్‌లోని శ్రీ సీతారామస్వామి మందిరంలో పద్యసారస్వత పరిషత్ వారిచే నిర్వహింపబడిన 'శ్రీమద్రామాయణ సప్తాహం'లో ఆయన పాల్గొని రామాయణంలోని 'బాలకాండ'లో వున్న పలు ఘట్టాలను వివరించారు. రామాయణ ప్రాశస్త్యాన్ని గురించి, శ్రీరాముని అవతార వైశిష్ట్యం గురించి తన ఉపన్యాసంలో విశదీకరించారు. ఆదికవి వాల్మీకి మహర్షి 24వేల శ్లోకాలతో, 500 సర్గలతో, 7 కాండలుగా రామాయణాన్ని రచించారని, భగవత్ ప్రేరణతో రచించిన ఈ రామాయణం ఎంతో పవిత్రమైనదని.. పూజనీయమైనదని, భరతజాతి గర్వించదగిన మహా ఇతిహాసమని ఆయన కొనియాడారు. శ్రీరాముడు ధర్మానికి ప్రతిరూపమని, శ్రీరాముని వలె అందరూ ధర్మాన్ని అనుసరించాలని, ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మమే మనల్ని రక్షిస్తుందని అన్నారు. అనంతరం నిర్వాహకులు అవధాని కోట రాజశేఖర్‌ను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో పద్యసారస్వత పరిషత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోలవరపు లక్ష్మీనరసింహారావు డా. చీమకుర్తి వేంకటేశ్వరరావు, సీతారామస్వామి మందిరం అధ్యక్షుడు అమర్తలూరు వెంకటేశ్వర్లుగుప్త, గౌరవసలహాదారుడు మురారిశెట్టి తిరుపతిస్వామితో పాటు ప్రపంచ తెలుగు సమాఖ్య జిల్లా కన్వీనర్ నలుబోలు బలరామయ్యనాయుడు, కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాకూ ఓ భవనం కావాలి

జిల్లాలోని వ్యవసాయశాఖాధికారుల సంఘం వాళ్ళు 24వ తేదీ నెల్లూరులో వ్యవసాయం మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని సంఘాలకు భవనాలు వున్నట్లే, తమ సంఘానికి కూడా నెల్లూరులో ఒక భవనం కట్టుకోవాలనుకుంటున్నామని, నగరంలో అనువైన స్థలాన్ని చూపిస్తే ఆ భవనాన్ని కట్టుకుంటామని ఆయనను కోరారు. వ్యవసాయ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసరాజు, కార్యదర్శి హరి కరణాకర్ తదితరులు సోమిరెడ్డిని కలిసిన వారిలో వున్నారు.

## ఎట్టకేలకు కౌన్సిల్ మీటింగ్

నెల్లూరు కార్పొరేషన్ సమావేశాలను క్రమపద్ధతిలో కాకుండా మేయర్ ఇష్టారీతిన నిర్వహిస్తుండడం తెలిసిందే! నెల్లూరు కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి దాదాపు 8నెలలైంది. చాలా కాలం తర్వాత 2018కి వీడ్కోలు పలుకుతూ ఈనెల 31వ తేదీన కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఆరోజు ఉదయం 10.30గంటలకు డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం జరుగనుంది.

## పి.డిగా బాధ్యతలు తీసుకున్న మురళి

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఏ)కి కొత్త ప్రాజెక్టు డైరెక్టర్ వచ్చారు. కడప ఆర్డీఓగా పనిచేస్తున్న ఎంఎస్ మురళిని ప్రభుత్వం నెల్లూరు డిఆర్‌డిఏ పి.డిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేయడంతో ఆయన ఈ నెల 21న నెల్లూరుకు వచ్చి కొత్తగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో తహశీల్దారుగా చిత్తూరుజిల్లాలోని పలు ప్రాంతాల్లో పనిచేసిన మురళి, ఆ తర్వాత పదోన్నతిపై ప్రకాశం జిల్లా డిఆర్‌డిఏ పి.డిగా, ఆ తర్వాత ఒంగోలు ఆర్డీఓగా పనిచేసి కడప ఆర్డీఓగా బదిలీ అయ్యారు. అక్కడ నుంచి ఆయన సెలవుపై వెళ్ళడంతో ప్రభుత్వం ఆయన్ను నెల్లూరు డిఆర్‌డిఏ పి.డిగా నియమించింది. నెల్లూరుకు కొత్త పి.డిగా వచ్చిన మురళిని డిఆర్‌డిఏ ఉద్యోగులు, వెలుగు సంస్థవారు, ఇతర ఉద్యోగులు సిబ్బంది కలిసి అభినందించారు. ఆ తర్వాత ఆయన జిల్లా కలెక్టర్ ముత్యాలరాజును గౌరవపూర్వకంగా కలుసుకున్నారు. డిఆర్ డిఏ పి.డిగా నెల్లూరులో బాధ్యతలు చేప ట్టిన మురళికి 'లాయర్' శుభాకాంక్షలు.

## సూక్ష్మ రూపాలతో.. క్రిస్టమస్ శుభాకాంక్షలు





నెల్లూరు నగరం జెండా వీధికి చెందిన స్వర్ణకారుడు డా. షేక్ ముసవ్వీర్ గతంలో వెండి, స్వర్ణంతో అనేక సూక్ష్మరూపాలను తయారు చేసి అందరి ప్రశంసలు, మన్ననలు అందుకొనివున్నాడు.

ఈ సారి క్రిస్టమస్ పండుగ సందర్భంగా 2 గ్రాముల 500 మి.గ్రాముల వెండితో బాలఏసు, మేరీమాత, తదితరాలను సూక్ష్మంగా తయారు చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసారు. దీనిని తయారు చేయడానికి రెండురోజులు సమయం పట్టిందని, ఎత్తు 3 సెంమీ, వెడల్పు 3 సెంమీ ఉందని ముసవ్వీర్ తెలిపారు.

### కాపుల సంక్షేమానికి...

# కాపలా కాస్తాం!

**- మంత్రులు నారాయణ, సోమిరెడ్డి**



నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కల్యాణ వేదిక, విద్యార్థులకు హాస్టల్, అతిథులకు వసతి సౌకర్యాలతో మూడున్నర ఎకరాల స్థలంలో నాలుగు నెలల్లోగా కాపుభవన్‌ను నిర్మిస్తామని రాష్ట్ర మునిసిపల్‌శాఖా మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. ఈనెల 23న నెల్లూరులోని ఇరుకళల అమ్మవారి దేవస్థానం సమీపాన దాదాపు మూడున్నర ఎకరాల్లో రాష్ట్ర మంత్రులు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బరాయుడు చేతుల మీదుగా ఈ భవన శంఖుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రూ. 2 కోట్లు కాపు కార్పొరేషన్ నుండి నిధులు మంజూరవుతుండగా నారాయణ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోటి రూపాయలను ఆయన అల్లుడు పునీత్, కుమార్తె సింధూజ ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాజకీయంగా తాను ఎదిగేందుకు అండ దండలు అందిస్తున్న కాపు, బలిజల రుణం తీర్చుకోలేనని, వారి కోసంగా తన నెలసరి జీతం రూ. 75 వేలను కాపు భవన నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. నెల్లూరులో నిర్మించే ట్యాంక్‌బండ్ పై శ్రీకృష్ణ దేవరాయుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మంత్రులను కోరారు. మాజీఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ ఛైర్మన్ సుబ్బరాయుడు మాట్లాడుతూ కాపు భవన్ కొరకు మరో రూ. 2కోట్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. నగర మేయర్ అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆదరిస్తే...

# అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

**- బాలాయపల్లి విజయభేరిలో ఆనం**



తనను ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి అంటే ఎలా వుంటుందో చూపిస్తానంటున్నాడు మాజీమంత్రి, వెంకటగిరి వైసిపి ఇన్‌ఛార్జ్ ఆనం రామనారాయణరెడ్డి. 24వ తేదీన బాలాయపల్లిలో నిర్వహించిన విజయభేరి కార్యక్రమం జయప్రదంగా జరిగింది. వైసిపి కార్యకర్తలు, అభిమానులు ఆనంకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గంలో ఎక్కడెక్కడ ఏమేం పనులు అవసరమనే దానిపై ఇప్పటికే సర్వే చేయించామని, ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే వై.యస్.జగన్మోహన్‌రెడ్డి అండతో నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడతానన్నారు. తెలుగుదేశం నాయకుల్లాగా దందాలు, లోపాయికారి ఒప్పందాలు తనకు చేతకావన్నారు. ప్రాంతీయత ముసుగులో పదవులు పొంది, వ్యాపారాలు చేసుకుంటూ ఓట్లేసిన ప్రజలను మరిచి పోయేతత్వం తనది కాదన్నారు.

తిరుపతిని సిలికాన్ సిటీగా మారుస్తానన్న చంద్రబాబుపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తిరుమలలో వెయ్యికాళ్ల మండపం కూల్చిన చంద్రబాబుకు వెంకటేశ్వరస్వామి అలిపిరి రూపంలో బుద్ధి చెప్పాడు. అయినా ఆ మనిషి మారలేదు. మళ్ళీ తిరుపతి పేరును మారుస్తానంటున్నాడు. రాష్ట్రంలో చంద్రబాబు పాలన గాడి తప్పింది. దీనిని సరిచేసే సత్తా వై.యస్.జగన్మోహన్‌రెడ్డికే వుందని, రాజన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మళ్ళీ సక్రమంగా అమలు చేయాలంటే జగన్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా పరిశీలకులు సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపి వి.వరప్రసాదరావు, ఎమ్మెల్యేలు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, వైసిపి నాయకులు నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి, కొడవలూరు ధనుంజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం.. కేంద్ర వరమే

**- బీజేపీ ఆంజనేయరెడ్డి**



కేంద్రప్రభుత్వ సహకారంతోనే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతోందని, ఇందులో ముఖ్యమంత్రి చంద్రబాబు కృషేమీ లేదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి పేర్కొన్నారు. 23వ తేదీన నెల్లూరులోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం పెట్టి చంద్రబాబు పాలనను తూర్పారబట్టారు. విభజనతో ఆర్థికంగా నష్టపోయిన ఏపిని ఆదుకోవడానికి ప్రధాని మోడీ పోలవరం ప్రాజెక్ట్‌కు వేలకోట్లు నిధులిచ్చారని, గతంలో 9ఏళ్ళు సీఎంగా వున్న చంద్రబాబు పోలవరం కోసం ఒక్కసారన్నా ప్రయత్నించిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో నిధులు లేవని చంద్రబాబే చెబుతున్నాడని, మరి కేంద్రం నిధులు ఇవ్వకుంటే పోలవరం ప్రాజెక్ట్ పనులు ఎలా జరుగుతున్నాయని ఆయన ప్రశ్నించారు.



**డా॥ సి.మధుసూదనరెడ్డి**

జననం: 04.11.1950 మరణం: 31.12.2005

# స్మృత్యంజలి

ఆత్మీయానుబంధాలను మాకు పంచి
చెదరని మీ చిరునవ్వును మాకు మిగిల్చి
మీరు మాకు దూరమై పదమూడేళ్ళు గడవనున్నాయి.

**మరపురాని మీ మధుర జ్ఞాపకాలతో...**

తల్లి: **చిట్టమూరు అనసూయమ్మ**
భార్య: **డాక్టర్ చిట్టమూరు భారతి**
కుమారుడు: **చిట్టమూరు లోహిత్**
కుమార్తె: **చిట్టమూరు ప్రణీత**
చెల్లెలు: **నిర్మల**
అల్లుడు: **అరవింద్ దినకర్**
బావ: **డా॥ సి.యం.కె.రెడ్డి**
మరియు **కుటుంబసభ్యులు**

# నడిచింది కొంత దూరమే.. నడవాల్సింది ఇంకా ఎంతో ఉంది!

## ఇదీ.. ⑧ కస్తూరిదేవి కథ

## కనకమ్మగారి స్ఫూర్తితో... విద్యాలయం అభివృద్ధికి ముందడుగు వేసిన కమిటీ

*ఒక ఆశయం ఎందరినో కంకణబద్ధులను చేసింది. ఒకరి లక్ష్యం మరెందరికో స్ఫూర్తినిచ్చింది. ఒకరొకరుగా అందరూ కలసి లక్ష్యసాధనలో ఉండగానే..విధివశాత్తూ వారిలో ప్రధానమైన వ్యక్తే దూరమయ్యారు. కస్తూరిదేవి విద్యాలయాన్ని ప్రాణం కన్నా మిన్నగా చూసుకునే శ్రీమతి పొణకా కనకమ్మగారు విద్యాలయం క్రమంగా అభివృద్ధి చెందుతున్న దశలో కన్నుమూయడం అందరికీ ఆవేదన కలిగించింది. నడిచింది కొంతదూరమే అయినా.. నడవాల్సింది ఇంకా ఎంతో ఉంది.. సాధించాల్సింది మరెంతో ఉంది.*

*బాలికలకు విద్య నేర్పడం ద్వారా వారి కుటుంబాలు బాగుపడతాయి.. సమాజం కూడా బాగుపడుతుందనే సదాశయంతో, ఎంతో కష్టపడి.. ఎన్నో కష్టనష్టాలకోర్చి జాతీయభావాలతో విద్యాలయాన్ని నెలకొల్పిన ధీర నారీమణి..ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు..కస్తూరిదేవి విద్యాలయం వ్యవస్థాపకురాలైన శ్రీమతి పొణకా కనకమ్మగారు. ఆమె మరణించినా ఆమె స్ఫూర్తే విద్యాలయాన్ని నేటికీ ముందుకు నడిపిస్తోంది. కనకమ్మగారు భౌతికంగా లేకపోయినా.. ఆమె ఆశయాల బాటలో నడుస్తూ.. విద్యాలయాన్ని అభివృద్ధి చేయడానికి అప్పట్లో కమిటీ తన కృషిని కొనసాగించింది. ఆ దశలో కూడా ఎన్నో అవస్తలు తప్పలేదు. విద్యాలయంలో ఉపాధ్యాయుల కొరత బాగా ఉండడం, ఆశించిన ఉత్తీర్ణత రాకపోవడం, విద్యాలయానికి అవసరమైన వసతులన్నీ పుష్కలంగా లేకపోవడం వంటి ఎన్నో సమస్యలను కమిటీవారు అధిగమించాల్సి వచ్చింది. అయినా.. కార్యసాధకులైన వారు..సమస్యలను చూసి ఎప్పుడూ వెనుకంజ వేయరు కనుక..అన్ని ఇబ్బందులనూ అధిగమించేందుకు విద్యాలయం కమిటీ మరింత ధీరోదాత్తంగా ముందడుగు వేసింది. కస్తూరిదేవి విద్యాలయం పూర్వకథను పరిశీలిస్తే... నాటి కమిటీ విశేష కృషితో పాటు ఎన్నో ఆసక్తికరమైన విషయాలు కూడా మనకు కనిపిస్తాయి.*

జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకమైన కస్తూరిదేవి విద్యాలయాన్ని నెలకొల్పిన పొణకా కనకమ్మగారి మరణం(1963 సెప్టెంబర్ 15) అందరినీ కలచి వేసింది. తొలి నుంచి ఈ విద్యాలయ స్థాపన అనే మహాయజ్ఞంలో పాల్గొన్న వారంతా కనకమ్మ గారు ఇక లేరనే ఆవేదన నుంచి కొద్దిరోజులు బయట పడలేకపోయారు. అయితే, విద్యాలయం అభ్యున్నతే పరమావధిగా భావించిన కనకమ్మగారి ఆశయాల బాటలో నడిచి.. ఆమె కోరుకున్న విధంగానే ఈ బాలికా విద్యాలయాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు అందరూ కంకణబద్ధులయ్యారు.

> **విద్యాలయాన్ని సరైన రీతిలో అభివృద్ధి చేయడమే కనకమ్మ గారికి సరైన నివాళి అని భావించిన కమిటీలోని ప్రముఖులంతా విద్యాలయం అభివృద్ధికి.. తద్వారా బాలికల అభ్యున్నతికి బాటలు వేస్తూ.. మరింత పట్టుదలతో కృషిచేయడం ప్రారంభించారు. 1964 మార్చి 2న జరిగిన సమావేశంలో.. ఈ విద్యాలయానికి కనకమ్మ గారు చేసిన కృషికి గుర్తుగా ఆమె చిత్రపటాన్ని విద్యాలయంలో ఏర్పాటు చేయాలని తీర్మానించారు.**

విద్యాలయాన్ని సరైనరీతిలో అభివృద్ధి చేయడమే కనకమ్మగారికి సరైన నివాళి అని భావించిన కమిటీలోని ప్రముఖులంతా విద్యాలయం అభివృద్ధికి... తద్వారా బాలికల అభ్యున్నతికి బాటలు వేస్తూ..మరింత పట్టుదలతో కృషిచేయడం ప్రారంభించారు. 1964 మార్చి 2న జరిగిన సమావేశంలో.. ఈ విద్యాలయం స్థాపనకు, అభ్యున్నతికి శ్రీమతి పొణకా కనకమ్మగారు చేసిన అపారమైన కృషికి గుర్తుగా కనకమ్మగారి చిత్రపటాన్ని విద్యాలయంలో ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అదేవిధంగా ప్రముఖ వదాన్యుడు..ఈ విద్యాలయానికి తొలినుంచి విశిష్టమైన సేవలందించిన శ్రీ రేబాల పట్టాభిరామిరెడ్డి గారి చిత్రపటాన్ని కూడా విద్యాలయంలో ఆవిష్కరించాలని నిర్ణయించారు. ఆ తర్వాత, పొణకా కనకమ్మగారి స్థానంలో శ్రీ మరుపూరు పిచ్చిరెడ్డిగారిని ఈ విద్యాలయానికి సభ్యులుగా కోఆప్ట్ చేసుకుంటూ కమిటీ తీర్మానం చేసింది. ఈ సమావేశంలో నాటి కమిటీ సారధులు శ్రీయుతులు టి.రామిరెడ్డిగారు, ఏ.పద్మనాభరెడ్డిగారు, ఎం.ఆదిశేషారెడ్డిగారు, ఎం.పిచ్చిరెడ్డి గారు, ఎన్.శ్రీరామమూర్తిగారు, వై.రామయోగిగారు, శ్రీమతి అన్నపూర్ణమ్మగారు ఉన్నారు.

### ఉత్తీర్ణత పెంచేందుకు.. కమిటీ నిర్విరామ కృషి...

ఇదే ఏడాది..అంటే 1963-64కు సంబంధించి వచ్చిన పరీక్షా ఫలితాలు ఏమంత ఆశాజనకంగా లేకపోవడం కమిటీ సభ్యులకు బాధ కలిగించింది. అయితే, మరింత దీక్షతో..పట్టుదలతో విద్యాబోధన మెరుగుపరచాలని, విద్యార్థినుల ఉత్తీర్ణత శాతం పెరిగేందుకు అన్నివిధాలా చర్యలు తీసుకోవాలని 19-7-1964లో జరిగిన కమిటీ సమావేశంలో గట్టిగా తీర్మానించుకున్నారు. ఈ సమావేశంలోనే విద్యాలయానికి సంబంధించిన అన్ని విషయాలపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. 29 అంశాలపై వివరంగా చర్చించి అవసరమైన వాటికి అమోదం తెలిపారు. ముఖ్యంగా ట్వల్త్‌క్లాస్ పరీక్షా ఫలితాలను దృష్టిలో పెట్టుకుని విద్యాబోధన బాగా మెరుగుపరచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో నిర్ణయించుకున్నారు. ఫిజికల్ సైన్స్, నాచురల్ సైన్స్, మేథమేటిక్స్‌లలో విద్యార్థినులకు మార్కులు బాగా తగ్గడంతో ఆయా సబ్జెక్టులను ప్రత్యేకంగా మరికొన్ని గంటలపాటు వారికి బోధించేందుకు అవసరమైన ఉపాధ్యాయులను కూడా ఏర్పాటుచేశారు. విద్యాలయానికి, హాస్టల్‌కు సంబంధించిన అన్ని రకాల జమాఖర్చుల లెక్కల విషయాలను ఈ సందర్భంగా కూలంకుషంగా పరిశీలించారు.

> **1963-64కు సంబంధించి వచ్చిన పరీక్షా ఫలితాలు ఏమంత ఆశాజనకంగా లేకపోవడం కమిటీ సభ్యులకు బాధ కలిగించింది. అయితే,మరింత దీక్షతో.. పట్టుదలతో విద్యాబోధన మెరుగుపరచాలని, ఉత్తీర్ణత శాతం పెరిగేందుకు అన్నివిధాలా చర్యలు తీసుకోవాలని 19-7-1964లో జరిగిన కమిటీ సమావేశంలో గట్టిగా తీర్మానించుకున్నారు. ఈ సమావేశంలోనే 29 అంశాలపై వివరంగా చర్చించి అవసరమైన వాటికి అమోదం తెలియజేశారు.**

అటు విద్యాలయంలోను, ఇటు హాస్టల్‌లోను విద్యార్థినులకు అవసరమైన మరిన్ని వసతుల ఏర్పాటుకు అందరూ చర్చించి తగు నిర్ణయాలు తీసుకున్నారు. ఇదిలావుంటే, కాంపౌండ్‌వాల్ పూర్తిస్థాయిలో నిర్మాణం కాకపోవడంతో విద్యాలయం వద్ద రౌడీల బెడద కూడా దాపురించడం మరో సమస్యగా తయారైంది. అప్పట్లో ఇలాంటి బాధలెన్నో ఉండేవి. ఈ విషయాన్ని కమిటీ తీవ్రంగా పరిగణిస్తూ ఆ రౌడీలపై తగు చర్యలు తీసుకునేందుకు నిర్ణయించారు. అంతే కాక, కాంపౌండ్‌వాల్‌ను పూర్తిస్థాయిలో నిర్మించేందుకు సంకల్పించారు.

ఆ తర్వాత రోజుల్లో కమిటీ సభ్యునిగా ఏళ్ళ తరబడి సేవలందించిన శ్రీయుతులు ఏ.పద్మనాభరెడ్డి గారు రాజీనామా చేశారు. ఆ విషయాన్ని కూడా ఈ సమా వేశంలో చర్చించుకున్నారు. ఇలా.. అన్ని విషయాలను కమిటీవారు గంటల తరబడి చర్చించిన తర్వాతనే, విద్యాలయం పురోభివృద్ధి దృష్ట్యా.. అందరికీ అమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకునేవారు.

## అద్దె డబ్బుల కోసం.. ఎప్పుడూ కక్కుర్తి పడింది లేదు!

### స్థలాల లీజును.. అప్పట్లోనే నిర్ద్వందంగా తిరస్కరించిన కమిటీ



ఎట్లయితేనేం.. విద్యాబోధన మెరుగు పరచేందుకు కమిటీ గట్టిగా తీసుకున్న చర్యల తర్వాత 1964-65 సంవత్సరంలో ట్వల్త్‌క్లాస్ ఉత్తీర్ణత శాతం కొంత మెరుగు పడడం కమిటీవారికి కొంత సంతృప్తి నిచ్చింది. అయినా మరింతగా బోధన మెరుగుపరచి ఉత్తీర్ణతను బాగా పెంచేందుకు కమిటీ తనవంతు ప్రయత్నాలన్నీ చేసేందుకు 7-7-1965లో జరిగిన కమిటీ సమావేశంలో నిర్ణయించుకున్నారు.

అదేవిధంగా, 6వ తరగతిలో ఇంగ్లీష్ మీడియంకు ఒక తరగతిని అదనంగా ఏర్పాటుచేయాలని కూడా నిర్ణయించడం జరిగింది. విద్యార్థినుల చదువుకు ఏ లోటు లేకుండా, బోధనను మరింతగా మెరుగుపరచి, వారి విద్యాభివృద్ధికి కమిటీ చర్యలు తీసుకుంటుండంతో క్రమేణా ఉత్తీర్ణతాశాతం కూడా మెరుగుపడుతూ వచ్చింది. కృషితో నాస్తి దుర్భిక్షమ్ అన్నట్లుగా.. పట్టుదలతో.. అచంచల కృషితో అన్ని సమస్యలను కమిటీ అధిగమిస్తూ వచ్చింది.

ఆ తర్వాత, 4-9-1965లో జరిగిన సమావేశంలో కమిటీ వద్దకు ఒక ప్రతిపాదన వచ్చింది. కస్తూరిదేవి విద్యాలయం వద్ద కొంత స్థలం లీజుకు ఇవ్వాలని కోరుతూ వచ్చిన ప్రతిపాదన అది. ఈ విద్యాలయం ఉత్తరపు గోడవైపున్న ప్రాంతంలో తమకు మూడెకరాల స్థలాన్ని లీజుకు కేటాయిస్తే, అందులో పూలతోట సాగుచేసుకుంటామని, ఆ స్థలాన్ని పదేళ్ళకు లీజుకు ఇవ్వాలని కోరుతూ వచ్చిన ఆ ప్రతిపాదనను కమిటీ.. ఎలాంటి తటపటాయింపులు లేకుండా తిరస్కరించింది. అదేవిధంగా, 1966 ఫిబ్రవరి 7వ తేదిన మరొక ప్రతిపాదన కూడా వచ్చింది. ఈ విద్యాలయం దక్షిణవైపు ఉన్న స్థలాన్ని 70 రోజుల పాటు లీజుకు ఇస్తే, అందులో ఒక చిన్న ఎగ్జిబిషన్‌ను దాంతో పాటు అమ్యూజ్‌మెంట్ పార్కును ఏర్పాటుచేసుకుంటామని, అందుకు నెలకు 500 రూపాయల వంతున విద్యాలయం వారికి అద్దె చెల్లిస్తామని కోరుతూ వచ్చిన ఆ ప్రతిపాదనను కూడా కమిటీ అనుమతించలేదు. 'పర్మిషన్ రిఫ్యూజ్డ్' అంటూ కమిటీ నిర్ద్వందంగా తిరస్కరించింది.

ఎందరోవదాన్యులు, సహృదయులైన వారందరి సహకారంతో బాలికల విద్యకోసం విద్యాలయం నెలకొల్పేందుకు ఎంతో కష్టపడి సాధించుకున్న కస్తూరిదేవి స్థలాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ లీజుకు ఇచ్చేందుకు కమిటీ అంగీకరించేది కాదు.

> **బాలికల విద్యకోసం విద్యాలయం నెలకొల్పేందుకు ఎంతో కష్టపడి సాధించుకున్న కస్తూరిదేవి స్థలాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ లీజుకు ఇచ్చేందుకు కమిటీ అంగీకరించేది కాదు. అద్దె డబ్బుల కోసం కక్కుర్తి పడి స్థలాలను ఇతరులకు ధారాదత్తం చేయడం కమిటీకి ఎప్పుడూ ఇష్టం ఉండేది కాదు. విద్యాలయం అభివృద్ధితో పాటు, విద్యాలయం స్థలాల పరిరక్షణ పట్ల కమిటీవారికి ఎంత ఖచ్చితమైన అవగాహన ఉండేదో తెలుసుకునేందుకు ఇవి చిన్న ఉదాహరణలు మాత్రమే!..**

అద్దె డబ్బుల కోసం కక్కుర్తిపడి స్థలాలను ఇతరులకు ధారాదత్తం చేయడం కమిటీకి ఎప్పుడూ ఇష్టం ఉండేది కాదు. తమపై ఎన్ని ఒత్తిడులు వచ్చినా... కమిటీ తమ నిర్ణయాలను ఏనాడూ మార్చుకునేది కాదు. విద్యాలయం అభివృద్ధితో పాటు, విద్యాలయం స్థలాల పరిరక్షణ పట్ల కమిటీవారికి ఎంత ఖచ్చితమైన అవగాహన ఉండేదో తెలుసుకునేందుకు ఇవి చిన్న ఉదాహరణలు మాత్రమే!... ఇవన్నీ నాటి మహనీయుల చిత్తశుద్ధికి.. నిబద్ధతకు నిదర్శనాలేనని చెప్పక తప్పదు!...

**(మిగతా కథ వచ్చే వారం)**

● కస్తూరిదేవి వివాదం

## తిక్కవరపు రామిరెడ్డి వారసులం అంటున్న...

# ప్రత్యూషారెడ్డి గారూ!.. మీకిది తగునా...?

స్వర్గీయ తిక్కవరపు రామిరెడ్డి గారి మనుమరాల్ని అంటూ శ్రీమతి ప్రత్యూషారెడ్డి పాతపేపరు వేదికగా ఓ లేఖ వ్రాసినట్లుగా ఆ పేపరు ఇటీవల ప్రచురించింది. ఆ లేఖలోని సారాంశాన్ని పరిశీలిస్తే ఎంతో ఉన్నత కుటుంబానికి చెందిన తిక్కవరపు రామిరెడ్డి గారి మనుమరాలు ఇంతటి చండాలమైన పద జాలాన్ని, పచ్చి అబద్ధాలని రాసే స్థాయికి దిగజారి పోయిందా..? లేక ఆమెను అడ్డం పెట్టుకుని వేరెవరైనా ఆ నీచపు భాషను రాసారా అనే అనుమానం ఎవరికైనా వస్తుంది.

2001లో అప్పటి కమిటి ఆమోదంతో మేనకూరు గోపాలకృష్ణారెడ్డి అభ్యర్ధన మేరకు జి.వి.కె.రెడ్డి కమిటీలోకి కమిటీ ఆమోదంతోనే రాచమార్గాన ప్రవేశిస్తే, జి.వి.కె.రెడ్డి దొడ్డిదారిన కమిటీలో ప్రవేశించాడని ఆమె ప్రస్తావించడం ఆమె అవివేకానికి నిదర్శనంగా కనిపిస్తోంది. అంతేకాకుండా మల్లెతోటలను ఖాళీ చేయించడానికి జి.వి.కె.రెడ్డి కేవలం 6లక్షల రూపాయలే ఖర్చు చేశాడని చెప్పడం ఆమె అమాయకత్వాన్ని రుజువు చేస్తుంది. ఓ వైపు సంస్థ కోసం జి.వి.కె.రెడ్డి చిల్లిగవ్వ కూడా ఖర్చుపెట్టలేదని చెప్తూనే ఇప్పుడు మరోవైపు ఆయన ఇచ్చింది కేవలం 6లక్షలేనని చెప్పడం హాస్యాస్పదంగా వుంది.

జె.వి.రెడ్డి సెక్రటరీ మరియు కరెస్పాండెంట్‌గా, ఆయన సారధ్యంలో ఇటీవల వరకూ సభ్యులుగా కొనసాగిన జి.వి.కె.రెడ్డిని, పి.వి.ప్రసన్నరెడ్డిని, నందనారెడ్డిని, మాగుంట పార్వతమ్మని, వేణుంబాక వెంకటకృష్ణారెడ్డిని, డేగా అనూరాధమ్మని వేలిముద్రలు వేసే వారితో పోల్చడం ప్రత్యూషారెడ్డి మూర్ఖత్వానికి తార్కాణం అనిపిస్తోంది.

### ఆస్తులతో అభివృద్ధి జరుగుతుందా...?

ఇక ఆమె చివరగా పేర్కొన్న అంశాలు చూస్తే ఆమె అంతర్గత ఆలోచనల ప్రతిరూపాలుగా ఆమె అభిప్రాయాలు కనిపిస్తాయి. సంస్థకు 800కోట్ల రూపాయలు ఆస్తులున్నాయని, అభివృద్ధి చేయాలంటే ఆ ఆస్తులు చాలని, ఎవరి భిక్ష అవసరం లేదంటూ ఆమె వ్రాసుకొచ్చారు. అంటే ఉండే ఆస్తులను అమ్మేసి సంస్థను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించిన నందనా రెడ్డిని ఆమె సమర్ధిస్తుందా..?

### ఆస్తులు అమ్మేవారా... రక్షించేవారా...

### ఎవరు రాబందులు...?


ఓ వైపు సంస్థ ఆస్తులను విడిపించింది జి.వి.కె. రెడ్డి అని, అందుకు తన వద్ద సాక్ష్యాలు వున్నాయని చెప్తూనే.. నిజానికి ఆనాడు లక్షలాది రూపాయలు చెల్లించి సంస్థ ప్రాంగణంలోని మల్లెతోటలు ఖాళీ చేయించి, అన్యాక్రాంతంలో వున్న సంస్థ ఆస్తులను రక్షించి, విడిపించిన జి.వి.కె.రెడ్డిని రాబందుతో పోలుస్తూ.. 'ఇప్పటివరకూ దోచుకుతిన్న రాబందులు రాజీనామా చేయాలని' ఆమె ఆ లేఖలో కోరడం చూస్తే ఆమె మానసిక స్థితి మనకి అర్ధమౌతుంది. ఆమె చెప్పినట్లుగా ఆయన ఒకవేళ 6లక్షలే ఇచ్చున్నా, 2001లో 6లక్షల రూపాయలంటే ఈరోజు దాని విలువ ఎంతో ఆమే ఆలోచించుకుంటే బాగుంటుంది. సంస్థను అమ్మాలని చూసేవాళ్ళని "రాబందులు"గా పేర్కొనడానికి బదులుగా ఆస్తులను కాపాడుకొస్తున్న వారిని రాబందులనడం విడ్డూరంగా ఉంది.

అసలు ఈ లేఖ ఆమె రాసిందా లేక ఆమెను వెనకుండి నడిపిస్తున్న "ముఠామేస్త్రి" ఆమె పేరును వాడుకున్నాడా అన్న అనుమానం కూడా ఆమె బంధువులలోనే కలుగుతోంది.

### అనసూయమ్మ, శకుంతలమ్మల పేరుతో

### దొంగ లేఖ...!

ఇక కస్తూరిదేవి స్థాపనలో తమ పాత్రను ప్రస్తావిస్తూ.... అభివృద్ధి కోసం తన బంధువులు విజయ నారాయణరెడ్డిని, నందనారెడ్డిని తీసుకోవాలంటూ నందనారెడ్డి ప్రతిభా పాటవాల్ని కీర్తిస్తూ తిక్కవరపు రామిరెడ్డి గారి సోదరీమణులు శ్రీమతి అనసూయమ్మ, శకుంతలమ్మగార్లు డిసెంబర్ 2, 2012న రాసినట్లుగా ఓ లేఖను కూడా ఆమె ఈ సందర్భంగా గుర్తు చేస్తూ ప్రచురింపజేసుకుంది. అయితే జె.వి.రెడ్డి దగ్గర నుండి ఆ లేఖను 'లాయర్' సంపాదించింది. అసలు ఆ లేఖ వాళ్ళు రాయలేదని, వాళ్లెప్పుడూ తనకు తమ స్వదస్తూరితోనే లేఖ వ్రాసేవాళ్ళని చెప్తూ అక్టోబర్ 2వ తారీఖు 2012న టైపింగ్ ద్వారా తనకు పంపిన లేఖను చూపించారు.



2nd October 2012

Dear Venketram and members of the Kasturidevi Vidalayam Committee,

As you know we are the only surviving children of Sri Tikkavarapu Rami Reddy and we were both active in India's struggle for freedom.

As freedom fighters we were both given 5 acres of land each which our father managed for us. After a time he found it difficult to continue agriculture and asked us if he could sell the land and use the funds to build classrooms for Kasturidevi Vidalayam; we agreed and he did so.

We have witnessed the birth and growth of Kasturdevi and are aware of the number of women it has benefitted. So many young girls acquired an education because of this institution and have gone on to lead productive lives and some of them have become leaders in their own fields.

Our father had a vision for girls and one of the ways he realised it was through Kasturidevi Vidalayam.

Unfortunately, in the recent past we have not seen any growth in the institution, in fact the English Medium School has closed down and the strength in the Telegu Medium School has decreased dramatically not to mention the fact that the teacher strength has also diminished.

We are also very distressed at the way the administration is being run and the developments within the Committee.


We would like you to know that Vijayanarayan Reddy and Nandana Reddy are of exemplary character and of great capability and are most valued and trusted members of our family. Nandana Reddy has been empowering working children for the past 35 years. Kasturidevi Vidalayam is fortunate to have the guidance and participation of Vijayanarayan Reddy and Nandana Reddy.

Change is imperative and we hope that you will give Nandana Reddy and Vijayanarayan Reddy all the support they need to turn things around and bring the institute back to its former glory.


Yours sincerely,

T.N. Anasuya Reddy | T.N. Sakuntala
Smt. Anusuya Reddy | Smt. Shakuntala Reddy

శ్రీమతి అనసూయమ్మ, శకుంతలమ్మలు రాసినట్లుగా పేర్కొనబడుతున్న లేఖ




శకుంతలమ్మ సంతకంగా పేర్కొనబడుతున్న ఫోర్జరీ సంతకం




ఇంగ్లీష్ మరియు తెలుగులో వున్న శకుంతలమ్మ గారి అసలు సంతకాలు

అందులో వున్న సంతకాలు రెండూ అటు అనసూయమ్మది కాని ఇటు శకుంతలమ్మది కానీ కాదని, వాళ్లు ఏనాడూ తమ పేర్ల తరువాత రెడ్డి అనే పదాలు వాడరని, గతంలో శకుంతలమ్మ తనకు రాసిన కొన్ని లేఖలను ఆయన చూపించారు. ఆ లేఖల్లో వున్న సంతకానికి, ఆమె పంపిందని చెప్తూ ప్రచురించబడిన లేఖలో వున్న సంతకానికి అసలు పొంతనే లేదు.

లేఖపైన తారీఖు అక్టోబర్ 2 అని వుంటే అది డిసెంబర్ 2 అని ప్రత్యూషారెడ్డి ప్రస్తావించడమే అసలు ఆ లేఖ వెనుక వున్న గూడుపుఠాణి మనకు అర్ధమైపోతుంది. ఎప్పుడో 2012లో అనసూయమ్మ శకుంతలమ్మలు జె.వి.రెడ్డికి రాసిన లెటర్ అంటూ ఇప్పుడు ప్రత్యూషారెడ్డి ఆ లేఖను బయటపెట్టిందంటే ఆ లేఖ ప్రతి అసలు ఆమెకు ఎక్కడనుండి లభించిందో... ఆనాడు ఎవరి డైరెక్షన్‌లో ఆ లేఖ తయారై వుంటుందో మనం ఊహించుకోవచ్చు. 2012లో సంస్థ ఆస్తులను అమ్మేద్దాం అని నందనారెడ్డి పెట్టిన ప్రతిపాదనను కమిటి తిరస్కరించిన కొద్దికాలంలోనే ఈ లేఖ జె.వి.రెడ్డికి అందిందంటే ఆ లేఖ ఎవరు రాసారో.. ఆ లేఖలో శకుంతలమ్మ, అనసూయమ్మల సంతకాలు ఎవరు చేశారో మనం వూహించుకోవచ్చు.

### జి.వి.కె.రెడ్డిపై ఎందుకంత కక్ష...?

ప్రపంచమే ఆయన పేరువింటేనే ఆయనను గుర్తుపట్టే స్థాయికి ఎదిగిన జి.వి.కె.రెడ్డికి ఇప్పుడు 83యేళ్ళ వయస్సులో తన స్వంత జిల్లాలో కస్తూరిదేవి విషయంలో స్వార్ధం ఎందుకు వుంటుందో సంయమనంతో ఆలోచిస్తే ఎవరికైనా అసలు నిజాలు అర్ధమైపోతాయి. ఇన్నేళ్ళు కస్తూరిదేవి విద్యాలయం కోసం దాదాపు 2కోట్ల రూపాయలు ఖర్చు చేయడమే కాకుండా ఇప్పుడు కోటి రూపాయలతో భవన మరమ్మతులు చేపట్టి, బాలికల కోసం అధునాతన టాయిలెట్లు నిర్మిస్తూ మరోవైపు సంస్థను కనీవినీ వూహించని స్థాయిలో కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేయడానికి ఆయన ముందుకు వస్తే... ఎవరో ఒక వ్యక్తి తన స్వప్రయోజనాల కోసం చేస్తున్న రాద్ధాం తానికి తోడుగా నిలిచి ఆయనపైన అదేపనిగా రాళ్ళు వేయడం, మంచి వ్యక్తిపై బురద చల్లి నిరాధార ఆరోపణలు చేయడం ఎంతవరకు సబబు. తిక్కవరపు రామిరెడ్డి గారి వారసులు విజ్ఞతతో ఆలోచించాలి. రాత్రికి రాత్రి ఆ కమిటీలోకి వచ్చి సంస్థని, సంస్థ ఆస్తులను ఆమ్మేసి సర్దుకోవాలనే ఆలోచన మానేసి కొంత కాలం వేచివుంటే జి.వి.కె.రెడ్డి చేయబోయే అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుంది. వ్యక్తిగత దూషణే ధ్యేయంగా దాతల పేరు చెప్పుకుని సంస్థ పురోగతిని అడ్డుకోవడం ఎంతవరకూ సమంజసమో వారే ఆలోచించుకోవాలి.

ఎవరో ఒక వ్యక్తి స్వార్ధం కోసం వీళ్ళు పావులుగా మారి చరిత్ర కలిగిన కుటుంబ గౌరవాన్ని బజారు పాలు చేయడం తమ పెద్దల ఆత్మలను క్షోభ పెట్టినట్లే!

# నాది ఆరాటం కాదు.. సమస్యలపై పోరాటం

### - ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి



ప్రజా సమస్యలపై తాను పోరాటం మాత్రమే చేస్తున్నానని, తనది రాజకీయ ఆరాటం కాదని నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 22వ తేదీన నెల్లూరురూరల్ నియోజకవర్గంలో రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సమస్యలపై కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట 'జనఘోష' పేరుతో నిర్వహించిన ఆందోళన అధికారుల్లో చలనం తెచ్చింది. ఈ సమస్యలపై రాతపూర్వక హామీ కావాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై కమిషనర్ ఆరోజు హామీ ఇచ్చారు. ఈ నెల 26వ తేదీన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి కార్పొరేషన్ కార్యాలయంకు వచ్చి కమిషనర్ అలీంబాషా నుండి ఈ సమస్యల పరిష్కారంపై వ్రాతపూర్వక హామీని తీసుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారం వ్రాతపూర్వక హామీ ఇచ్చినందుకు ఆయన కమిషనర్‌కు స్వీటు తినిపించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సమస్యల పరిష్కారం కోసం ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగినా లాభం లేకుండా పోయిందని, అందుకే ఒళ్లు మండి గాంధీగిరి నిరసనకు దిగడం జరిగిందన్నారు. కార్పొరేషన్ అధికారులు ఏప్రిల్ 30వ తేదీలోగా పబ్లిక్‌హెల్త్ అధికారులు జూన్ 3వ తేదీలోగా పనులు పూర్తి చేస్తారని వ్రాతపూర్వక హామీ ఇచ్చారని, మంత్రి నారాయణ కూడా చొరవ తీసుకుని ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తే ఈ పనులు చెప్పిన టైంకు పూర్తవుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైసిపి ఫ్లోర్ లీడర్ పి.రూప్‌కుమార్‌యాదవ్, వైసిపి నగర అధ్యక్షులు తాటి వెంకటేశ్వర్లు, కార్పొరేషన్ విప్ బొబ్బల శ్రీనివాసయాదవ్, కార్పొరేటర్లు లేబూరు పరమేశ్వరరెడ్డి, కె.లక్ష్మీసునంద, వైసిపి నాయకులు పిండి సురేష్, బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి, మాళెం సుధీర్‌రెడ్డి, పాతపాటి పుల్లారెడ్డి, డాక్టర్ సత్తార్‌లు పాల్గొన్నారు.



### సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ లక్కీడ్రాలో..

# శాంత్రో కారును గెల్చుకున్న.. సురేష్



లక్కీడ్రా తీస్తున్న కలెక్టర్ సతీమణి శ్రీమతి సింధూర

నెల్లూరులోని సౌత్‌ఇండియా షాపింగ్‌మాల్ తొలి వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 21న వినియోగదారులకు నిర్వహించిన లక్కీ డ్రాలో ప్రథమ విజేతగా ఒంగోలుకు చెందిన పి.సురేష్ (కూపన్ నెం.15470) హుండాయ్ శాంత్రో ఎరా కారును గెలుపొందారు. జిల్లా కలెక్టర్ ముత్యాల రాజు సతీమణి సింధూర ఈ కార్యక్రమంలో పాల్గొని లక్కీడ్రా విజేతలను ప్రకటించి, వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ షాపింగ్‌మాల్‌లో నాణ్యమైన, మన్నికైన వస్త్రాలను తక్కువ ధరలకే విక్రయిస్తుండడమే కాక, కేవలం 500 రూపాయల కొనుగోలుపై లక్కీ డిప్‌లను వినియోగదారులకు అందించడం అభినందనీయమన్నారు. నాలుగు వారాల పాటు ఖరీదైన శాంత్రో ఎరా కార్లు, అలాగే హోండా బైకులు వివిధ రకాల గృహోపకరణాలను ఈ లక్కీడ్రాలో అందించడం సంతోషదాయకమన్నారు. కాగా, ఈ లక్కీడ్రాలో ద్వితీయ బహుమతి విజేతగా నగరానికి చెందిన చంద్రశేఖర్(కూపన్ నెం. 10830) హీరో స్ప్లెండర్ బైక్‌ను గెలుపొందారని, తృతీయ బహుమతి విజేతగా అనిల్‌కుమార్(కూపన్ నెం. 8022) శ్యామ్‌సంగ్ ఎల్ఇడి టీవీని గెలుచుకున్నారని నిర్వాహకులు తెలిపారు. 4, 5బహుమతులను వరుసగా లావణ్యకుమార్ (కూపన్ నెం.18494), బేబి (కూపన్ నెం.16753)లు శ్యామ్‌సంగ్ ఫ్రిజ్‌ను గెలుపొందారు.

# రాష్ట్రాన్ని పందికొక్కుల్లా దోచుకుతింటున్నారు

**- కన్నా లక్ష్మీనారాయణ**

అధికార పార్టీ నాయకులు రాష్ట్రాన్ని పందికొక్కుల్లా దోచుకుతింటున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ తీవ్రంగా విమర్శించారు.

ఈనెల 24 న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో జరుగుతున్న అవినీతి కుంభకోణాలకు నిరసనగా నెల్లూరు కలెక్టరేట్ వద్ద ప్రజా ఆవేదన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ అధికార పార్టీ శాసనసభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు సంతకం చేయనిదే అర్హులకు సంక్షేమ పథకాలు అందే పరిస్థితి లేదన్నారు. సీఎంకు ధన దాహం, భూదాహం పట్టుకుందని, అమరావతి రాజధానిలో ఒక్క పర్మినెంట్ నిర్మాణం చేపట్టకుండా ఏ దేశం వెళితే ఆ దేశ రాజధానిని నిర్మిస్తామని మాయమాటలు చెబుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రానికి 9.60 లక్షల గృహాలు కేంద్రం మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్లలో 1.50 లక్షల గృహాలు మాత్రమే నిర్మించిదన్నారు. ప్రజా



పంపిణీ వ్యవస్థలో పేదలకు కిలో రూపాయికి బియ్యం ఇస్తుంటే వాటిలో కిలోకు కేంద్రం రూ.29 సబ్సిడీ భరిస్తోందన్నారు. పేదలకు అందిస్తున్న వెయ్యి రూపాయల పింఛన్లలో కేంద్రం రూ 800 చెల్లిస్తుందన్నారు. బీజేపీ నాయకులు ఎస్.సురేష్‌రెడ్డి, కర్నాటి ఆంజనేయ రెడ్డి, మిడతల రమేష్, సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

## గూడూరు డివిజన్ వార్తలు

# ఆనందోత్సాహాలతో క్రిస్మస్ వేడుకలు



బత్తిన విజయకుమార్‌కు కేక్‌ను తినిపిస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, పక్కన జాన్‌ప్రభాకర్ తదితరులు

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఈనెల 25న గూడూరు పట్టణంలోని ఎస్ఏఎల్సి చర్చిలో ఎంతో ఆనందోత్సాహాలతో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. చర్చికి వచ్చి ప్రత్యేక ప్రార్ధనల్లో ఆయన పాల్గొన్నారు. ప్రేమ, శాంతితో కూడిన ఆత్మీయతాభావాలు క్రైస్తవుల్లో ఎక్కువగా ఉంటాయని, ప్రేమతో దేనినైనా జయించవచ్చని అంటూ, క్రీస్తు మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని కోరారు. ఈ ప్రార్ధనల్లో వైఎస్సార్సీపి నాయకులు బత్తిన విజయకుమార్ దంపతులు తదితరులు పాల్గొనగా, క్రిస్మస్ సందర్భంగా ఎమ్మెల్యే కేకును కట్‌చేసి వారికి తినిపించారు. మనోహర్, జాన్‌ప్రభాకర్ తదితర పాస్టర్లు, సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా గూడూరు మండలంలోని అనేక ప్రాంతాల్లో క్రిస్మస్ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. చెన్నూరు, నెల్లటూరు, పోటుపాళెం, దివిపాళెం, కొండాగుంట, గొల్లపల్లి, విందూరు, వెందోడు, వెడిచర్ల, అయ్యవారిపాళెం, మిట్టాత్మకూరు తదితర అన్ని ప్రాంతాల్లోని చర్చిలను రంగురంగుల విద్యుద్దీపాలతో శోభాయమానంగా రూపుదిద్ది అందరూ ఆనందంగా క్రిస్మస్ సంబరాలను జరుపుకున్నారు.

# గిరిజనులకు కొత్తదుస్తులు



నిరుపేద గిరిజనులకు దుస్తులు పంపిణీచేస్తున్న డాక్టర్ సి.రోహిణి తదితరులు

గూడూరులోని ఆంధ్రమహిళా మండలి, ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల కొంతమంది నిరుపేదలకు కొత్తదుస్తులు పంపిణీచేశారు. చవటపాళెం ప్రాంతంలోని గిరిజనకాలనీలో ఫెయిత్ ఆఫ్ ఛారిటీ మినిస్ట్రీ చర్చిలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రమహిళామండలి గౌరవాధ్యక్షురాలు, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ తమకు ఉన్నంతలో నిరుపేదలకు సాయం చేయడంలో ఉన్న సంతృప్తి మరి దేనిలోనూ లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రతినిధులు విష్ణువందన, జీవని, లక్ష్మి, స్నేహలతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణిత శాస్త్రవేత్తకు.. పుట్టినరోజు వేడుకలు

### ఎన్‌బికెఆర్‌లో వేడుకగా శ్రీనివాస రామానుజన్ 131వ జయంతి

కోట మండలంలోని విద్యానగర్‌లో ఉన్న ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 22న ప్రపంచ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 131వ పుట్టినరోజు వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. కళాశాల సంచాలకులు ప్రొ.వి. విజయకుమార్‌రెడ్డి ఈ కార్యక్రమానికి జ్యోతి వెలిగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవంగా నిర్వహించుకోవాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించడం హర్షదాయకమన్నారు. నిర్వహణా కార్యదర్శి డా. ఎస్.నందకిషోర్ మాట్లాడుతూ మన జీవితంలో గణితం ఎంతో ముఖ్యమైన అంశమన్నారు. 1887 డిసెంబర్ 22న శ్రీనివాస రామానుజన్ తమిళనాడులో జన్మించారని, గణిత శాస్త్రానికి ఆయన చేసిన సేవలు అపారమని అన్నారు. అనంతరం శ్రీనివాస రామానుజన్ ఆవిష్కరణలు కొన్నింటిని ప్రదర్శించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డా. డి.విజయ శేఖర్, డా.ఎస్‌కె అబ్దెల్, డీన్ ప్రొ. ఎం.వెంకట్రావ్, సివిల్ విభాగాధిపతి ప్రొ. డి. శ్రీనివాస్, త్రిబుల్‌ఇ విభాగాధిపతి ప్రొ.ఎస్



సురేష్‌రెడ్డి, మెకానికల్ విభాగాధిపతి ప్రొ. సిహెచ్ఆర్ విక్రమ్ కుమార్, ఇసిఇ విభాగాధిపతి ప్రొ.జె.హరినాధరెడ్డి, సిఎస్ఇ విభాగాధిపతి ప్రొ. ఎస్. మరుదు పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా భగవద్గీత పోటీలు




కార్యక్రమంలో మాట్లాడుతున్న విహెచ్‌పి అధ్యక్షుడు ఎల్.మురళీరెడ్డి

విశ్వహిందూ పరిషత్(విహెచ్‌పి) సంస్థ 25 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఆ సంస్థ ప్రతినిధులు గూడూరులోని సరస్వతీ శిశుమందిరం చిన్నారులకు ఈనెల 23న భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు నిర్వహించగా, ఈ పోటీల్లో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ లక్ష్మీ చారిటబుల్‌ట్రస్ట్ అధ్యక్షురాలు లక్ష్మీ పిఎం రావు మాట్లాడుతూ ఇలాంటి పోటీలతో చిన్నారులకు ఎంతో పవిత్రమైన భగవద్గీత పట్ల అవగాహన ఏర్పడుతుందన్నారు. సంస్థ అధ్యక్షుడు మురళీరెడ్డి, ఆర్‌వి రావు తదితరుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

### ఎన్జీవో హోంలో..

# షటిల్ టోర్నమెంట్

**- కడివేటి చంద్రశేఖర్**



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 29, 30 తేదీలలో గూడూరులోని ఎన్జీఓ హోంలో గూడూరు టౌన్‌వైడ్ క్రీడా కారులకు షటిల్ టోర్నమెంట్ నిర్వహించనున్నామని టోర్నమెంట్ నిర్వాహకుడు, క్లబ్ పిఆర్ఓ కడివేటి చంద్రశేఖర్ ఓ సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చేవూరు విజయమోహన్‌రెడ్డి, గూడూరు మండల ఎండిఓ అన్నపూర్ణారావు పాల్గొంటారన్నారు. క్లబ్ ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్, మదనమేటి రమణయ్య, నాగేంద్రరెడ్డి, పీడి వెంకటేశ్వర్లు, జమాల్, కాటూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్‌లో సత్తా చాటారు

గూడూరులోని ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఈనెల 24న క్రికెట్ పోటీలు జరిగాయి. ఆదిశేషారెడ్డి వర్ధంతి సందర్భంగా ఈ పోటీలు నిర్వహించగా ఆదిశంకర కళాశాలకు చెందిన క్రీడాకారులు తమ సత్తాచాటుకుంటూ విజేతలయ్యారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఓబులేసు, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె.ముని




గిరీష్, రోటరీ అధ్యక్షుడు హరికృష్ణతో పాటు మయూరి శ్యామ్ యాదవ్, లవకుమార్, నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకా బయోపిక్‌పై ఇంద్రుడి ఆసక్తి

శ్రీను గల్పిక

డిసెంబర్ 23వ తేదీ... స్వర్గలోకం రాజధాని అమరావతి నగరం. "ఈ ఉషా కిరణాలు తిమిర సంహరణాలు" అనే పాట బ్యాక్‌గ్రౌండ్‌లో వినిపిస్తుండగా అప్పుడే సూర్యుడు నిప్పు కణికలా పైకి లేస్తున్నాడు. "హ్యాపీ బర్త్‌డే టూయూ హ్యాపీ బర్త్‌డే టూయూ వివేకా" అనే బర్త్‌డే సాంగ్ చెవిన పడడంతో తన గదిలో గాఢనిద్రలో వున్న స్టైల్ ఆఫ్ సింహపురి ఆనం వివేకా(67) ఉలిక్కిపడి లేచాడు. కళ్ళు తెరిచాడు. ఎదురుగా ఎవరూ లేరు... అంతా చీకటిగా వుంది. వివేకా కొంచెం ఆదుర్దాగా... ఏయ్... ఎవరు మీరు, దమ్ముంటే ముందుకు రండి, చీకట్లో దాగి నన్ను ఆట పట్టించడం కాదు, అని అన్నాడు. అప్పుడు ఒక చేయి నేరుగా అతని కళ్ళకున్న నల్లకళ్ళద్దాలను తీసి పక్కన పెట్టింది. అంతే ఒక్కసారిగా అక్కడంతా వెలుగు. వివేకాకు అప్పుడు గుర్తొచ్చింది, రాత్రి తాను పడుకునే ముందు కళ్ళకున్న నల్లకళ్లద్దాలు తీసేయడం మరచిపోయానని. ఎదురుగా చూసాడు. రంభ, ఊర్వశి, మేనకలతో పాటు లేటెస్ట్‌గా భూలోకం నుండి వెళ్లిన శ్రీదేవి, ఆర్తీఅగర్వాల్‌లు కూడా వున్నారు. వాళ్లంతా చేతుల్లో పూలబొకేలు పట్టుకుని వున్నారు. ఏంటి విషయం అని వివేకా అడిగాడు. ఈరోజు మీ బర్త్‌డే సార్... విషెస్ చెప్పడానికి వచ్చాం. మీరు త్వరగా రెడీ అయ్యి 'ఇంద్రలోక్ హాల్'కు వచ్చేయండి. అక్కడ చిన్న ఫంక్షన్ వుంది, అందరూ మీ కోసం వెయిటింగ్ అని చెప్పి పూలబొకేలు ఆయన చేతిలో పెట్టి వెళ్లిపోయారు. వివేకా బాత్‌రూంకు పోదామనుకుని రాజు అని కేకేసాడు. ఒక్క సెకన్‌కు మళ్ళీ ఆయనకు గుర్తొచ్చింది... ఇది భూలోకం కాదని, స్వర్గలోకమని... పిఏ రాజు అక్కడ వుండడని. వివేకా లేచి బాత్‌రూంకెళ్లి స్నానం చేసి నల్ల కళ్లద్దాలు, నల్లసూటు, నల్లబూట్లు వేసుకుని నీట్‌గా ముస్తాబై 'ఇంద్రలోక్ కన్వెన్షన్ హాల్'కు వచ్చాడు. అక్కడ ఇంద్రుడితో పాటు ఎన్టీఆర్, ఏఎన్ఆర్, సావిత్రి, వై.యస్.రాజశేఖరరెడ్డి, మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డిలు వున్నారు. వివేకాను వారంతా ఘనంగా ఆహ్వానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత వివేకా చేత 67 కిలోల బర్త్‌డే కేక్‌ను కట్ చేయించారు. తర్వాత అందరి కోరిక మేరకు వివేకా 'గున్నా గున్నా మామిడి' అనే పాటకు రంభ, ఊర్వశి, మేనకలతో కలిసి డ్యాన్స్ ఇరగదీసాడు. ఆ తర్వాత అందరూ కూర్చుని మాటలు పెట్టుకున్నారు. ఇంద్రుడు వుండి... ఈమధ్య భూలోకంలో ఇక్కడికి వచ్చిన వారి బయోపిక్‌లు తీస్తున్నారంట కదా, అది మంచి వ్యాపారంగా వుంది. ఈమధ్యే 'సావిత్రి' జీవితం మీద 'మహానటి' తీసారు. అది సక్సెస్ అయ్యింది అని చెబుతుండగా వివేకా వుండి... దేవేంద్రా, నేను సావిత్రి గారి అభిమానిని, ఒకసారి ఇక్కడ కూడా ఆ సినిమా ప్రదర్శించే ఏర్పాటు చెయ్యకూడదూ అని కోరాడు. అందుకు దేవేంద్రుడు... త్వరలో ఎన్టీఆర్ బయోపిక్ 'కథానాయకుడు ఎన్‌టిఆర్', వై.యస్.రాజశేఖరరెడ్డి బయోపిక్ 'యాత్ర'లు కూడా రాబోతున్నాయి. ఈ మూడు సినిమాలు కలిపి ఒకేరోజు ప్రదర్శిద్దాంలే అని చెప్పి... మళ్ళీ ఆయనే... ఇంతకీ వివేకా, నీ బయోపిక్ కూడా తీస్తే బాగుంటుంది కదా అని అడిగాడు. అందుకు వివేకా... నా బయోపిక్ తీయాలంటే చాలా కష్టం సార్ అని అన్నాడు. ఎందుకు కష్టం అని దేవేంద్రుడే అడిగాడు. దానికి వివేకా... మనిషిని పోలిన మనుషులు ఈ భూమ్మీద ఏడుగురు వుంటారంటారు... కాని నన్ను పోలీన మనిషి మాత్రం ఇంకెవరూ వుండరు. నా బయోపిక్ అంటే నవరసాలు పోషించాలి, ఇందులో శృంగార శాస్త్రం ఎక్కువగా వుంటుంది. గోడలు దూకాలి, స్కూటర్‌లపై రౌండ్లు కొట్టాలి, వరుస పెట్టి సిగరెట్లు కాల్చాలి... ముఖ్యంగా చాలామంది హీరోయిన్‌లను పెట్టాల్సి వుంటుంది. దీనికి ఖర్చు తడిసి మోపెడవుతుంది. అందుకే నా బయోపిక్ తీసేందుకు ఎవరూ సాహసం చేయరు... అని చెప్పాడు. అంతలో 'నారాయణ నారాయణ' అనుకుంటూ అక్కడకు నారదుడు వచ్చాడు. ఏం నారద ఉరుము లేని పిడుగులా ఊడిపడ్డావని దేవేంద్రుడు అడిగాడు. మా మిత్రుడు వివేకా బర్త్‌డే అని తెలిసింది. శుభాకాంక్షలు చెప్పి పోదామని వచ్చాను అని నారదుడు చెప్పి... అందరూ ఇక్కడే వున్నారు, టీవీ ఆన్ చేయలేదా అని అడిగాడు. ఈరోజు ప్రోగ్రామ్ ఏముందని దేవేంద్రుడు అడిగాడు. అందుకు నారదుడు... మన ఎన్టీఆర్‌పై ఆయన కొడుకు బాలకృష్ణ తీసిన బయోపిక్ టీజర్ విడుదల లైవ్ ఇస్తున్నారు కదా అని చెప్పాడు. అప్పుడు అందరూ టీవీ ముందు కూర్చున్నారు. ఇంద్రుడు టివి ఆన్ చేసి జెమిని ఛానెల్ పెట్టాడు. 'ఎన్టీఆర్ కథానాయకుడు' టీజర్ విడుదల లైవ్... బాలకృష్ణ వేదికమీదున్నాడు. దగ్గుపాటి పురంధరేశ్వరి, కళ్యాణ్‌రామ్, రాణా, మోహన్‌బాబు, జూనియర్ ఎన్టీఆర్... ఇలా ఒక్కొక్కరుగా వచ్చి మాట్లాడిపోతున్నారు. ఆ లైవ్ చూస్తూ ఎన్టీఆర్ పక్కనున్న వై.యస్., ఏఎన్ఆర్‌లతో... మా బాలయ్య ఈ సినిమాను బాగానే తీసుంటాడు... క్లైమాక్స్‌లో నా అల్లుడు చంద్రబాబు నాకు వెన్నుపోటు పొడిచిన సన్నివేశాలను బాగానే పెట్టి వుంటాడు... ఈ సినిమా చూసాక చంద్రబాబు అసలు రూపం బయటపడుతుంది అని చెప్పాడు. అంతలో లైవ్‌షోలో వేదిక మీదున్న బాలకృష్ణ... ఈ సినిమాలో కీలకపాత్రధారికి మూలం మా బావ గారైన నారా చంద్రబాబునాయుడు గారు టీజర్ విడుదల చేస్తారని చెప్పాడు. లైవ్‌లో ఆ మాట వినడంతోనే ఎన్టీఆర్ ఒక్కసారిగా మళ్ళీ పొడిచార్రా అంటూ స్పృహతప్పి పడిపోయాడు.



# పరిశుద్ధ జలాలను ప్రజలకు అందించడమే నా లక్ష్యం

- 'విపిఆర్ ఫౌండేషన్' ద్వారా..'విపిఆర్ అమృతధార'
- త్వరలో మరో 100 వాటర్‌ప్లాంట్లను ఏర్పాటుచేస్తాం
- రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెల్లడి



ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పక్కన నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, వరప్రసాదరావు, కొడవలూరు ధనుంజయరెడ్డి, కిలివేటి సంజీవయ్య



"ఉదయగిరి ప్రాంతంలో ఫ్లోరైడ్ నీటిని తాగి కిడ్నీవ్యాధులకు గురై బాధపడుతున్న ఎంతోమంది ప్రజలను ప్రత్యక్షంగా చూసినప్పుడు నాకెంతో బాధకలిగింది. వారి బాధలు తీరేందుకు పరిశుద్ధమైన నీటిని వారికి అందించడం ఒక్కటే తరుణోపాయం. అందుకే, ఆయా గ్రామాల్లో ప్రజలు మళ్ళీ అలాంటి అవస్తలు పడకుండా వారికి పరిశుభ్ర జలాలను అందించేందుకే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 'విపిఆర్ అమృతధార' కార్యక్రమాన్ని చేపట్టామని".. రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. జిల్లాలోని అనేక గ్రామాల్లో ఇప్పటివరకు 78 వాటర్‌ప్లాంట్‌లను ఏర్పాటు చేశామని, గ్రామీణ ప్రాంతాల ప్రజల అవసరార్థం మరో 100 వాటర్‌ప్లాంట్‌ల నిర్మాణానికి కృషి చేస్తామని ఆయన ప్రజలందరి హర్షధ్వానాల మధ్య వెల్లడించారు. ఈ నెల 22న ఇందుకూరుపేట మండలంలోని గంగపట్నం గ్రామంలోని ప్రసిద్ధమైన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో రాముడుపాళెం, కుడితిపాళెం, నిడిముసలి గ్రామాల్లో నిర్మించిన విపిఆర్ అమృతధార వాటర్‌ప్లాంట్‌లకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం నిడిముసలిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విపిఆర్ మాట్లాడుతూ వాటర్‌ప్లాంట్‌ల ఏర్పాటుతోపాటు, వాటికి రెండేళ్ళపాటు నిర్వహణా బాధ్యతను కూడా తామే నిర్వహిస్తామని తెలిపారు. వైఎస్సార్సీపి అధినేత డా.వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలన్నదే మన అందరి లక్ష్యం కావాలన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న అన్నదానం కార్యక్రమానికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి 2లక్షల రూపాయలను వితరణగా ప్రకటించారు.

## మనసున్న మంచిమనిషి వేమిరెడ్డి

**- నల్లపరెడ్డి ప్రసన్న**

ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో పాటు వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో పాలొన్న వైఎస్సార్సీపి నాయకుడు నల్లపరెడ్డి ప్రసన్నకమార్‌రెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డి మనసున్న మంచిమనిషి అని, జిల్లాలో ఎక్కడ నీటిసమస్య ఉంటే అక్కడంతా స్వచ్ఛమైన నీరందిస్తున్న వేమిరెడ్డి సేవలు అభినందనీయమన్నారు. జిల్లాలోని అనేక గ్రామాల్లో ప్రజల త్రాగునీటి సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషిచేస్తున్న విపిఆర్ జిల్లాలో అపరభగీరథునిగా ఖ్యాతిని పొందుతున్నారని ప్రశంసించారు. ఒక్క కోవూరు నియోజకవర్గంలోనే 11 వాటర్‌ప్లాంట్‌లను విపిఆర్ నెలకొల్పారని అంటూ, ఇంకా ఇందుకూరుపేట మండలంలోని ముదివర్తిపాళెం, డేవిస్ పేట గ్రామస్తులు కూడా విపిఆర్ అమృతధార వాటర్‌ప్లాంట్‌ల కోసం విన్నవించుకుంటున్నారని, వాటిని కూడా నెలకొల్పి ఆయా గ్రామస్తులకు త్రాగునీటి కష్టాలను తీర్చాలని ఆయన విపిఆర్‌కు విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా నిడుముసలి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి 500 మందితో కలసి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రసన్నల సమక్షంలో వైఎస్సార్సీపిలో చేరారు. వైఎస్సార్సీపి రైతువిభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మావులూరు శ్రీనివాసులురెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి విజయకుమార్, మాజీ ఎంపిపి కైలాసం ఆదిశేషారెడ్డి, నాయకులు టంగుటూరు ఉదయకుమార్‌రెడ్డి, కొండ్లపూడి శ్రీనివాసులురెడ్డి, యరటపల్లి ప్రభాకర్‌రెడ్డిలతో పాటు విపిఆర్ ఫౌండేషన్ చీఫ్ కోఆర్డినేటర్ శంకర్, మండలంలోని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు శ్రీనివాసులురెడ్డి, సుబ్రహ్మణ్యం, నిరంజన్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, రామ చంద్రారెడ్డి, సింహపురి హాస్పిటల్స్ అధినేత కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, జయ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

### జగన్ సిఎం కాగానే...

## కోవూరు చక్కెర ఫ్యాక్టరీకి పూర్వవైభవం

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పదవిని చేపట్టిన అనంతరం కోవూరు చక్కెర ఫ్యాక్టరీకి పునర్వైభవం తీసుకువస్తామని, చెప్పిన మాట నిలుపుకుంటామని విపిఆర్ అందరి కరతాళధ్వనుల మధ్య చెప్పారు. ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి జగన్‌ను సిఎం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 'విపిఆర్ అమృతధార' కార్యక్రమంలో భాగంగా ఈనెల 22న రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోవూరు మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విపిఆర్ మాట్లాడుతూ, కోవూరు షుగర్ ఫ్యాక్టరీ మూతపడడంతో రైతులు ఎంతో అవస్తపడుతున్నారని అన్నారు. వైఎస్సార్సీపి నాయకుడు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, నలుబోలు సుబ్బారెడ్డి, రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో జలధార...

అలాగే 23వ తేదీన ముత్తుకూరు మండలం తాళ్ళపూడి గ్రామంలో కోట మండలంలోని గోవిందుని పట్టపుపాలెంలో దైవాలదిబ్బ గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లను వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీఎంపి వి.వరప్రసాదరావు, వైసిపి నాయకులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, కొడవలూరు ధనుంజయరెడ్డి, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు. విపిఆర్ చొరవతో వేసవిలోనూ గ్రామాల్లో జలధారలు ప్రవహిస్తున్నాయని ఈ సందర్భంగా నాయకులు తమ ప్రసంగాలలో ఆయనను అభినందించారు.

## విపిఆర్ చొరవతో పోస్టల్ ఉద్యోగుల డిస్పెన్సరీకి మంచిరోజులు

రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చొరవతో జిల్లాలోని పోస్టల్ ఉద్యోగులు, పెన్షనర్లు, టెలికామ్ ఉద్యోగులు మరియు పెన్షనర్లకు సంబంధించిని డిస్పెన్సరీకి మంచిరోజులు వస్తున్నాయి. ఈ డిస్పెన్సరీని సిజిహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్‌గా మార్చాలని రెండుసార్లు కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి మనోజ్‌కుమార్ సిన్హాకు లేఖలు రాయడమే కాక, గత అక్టోబర్ 4వతేదీన స్వయంగా ఢిల్లీకి వెళ్ళి కేంద్రమంత్రిని కలసి ఆ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కేంద్రప్రభుత్వం స్పందించి తగు ఉత్తర్వులు జారీచేసింది. ఈ డిస్పెన్సరీని సిజిహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్‌గా మార్పు చేయబోతున్నామని, ఇకనుంచి అది కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబసంక్షేమశాఖ పరిధిలోకి వస్తుందని, నెల్లూరుజిల్లాకు సంబంధించి ఈ సెంటర్ ఏర్పాటుకు కావాల్సిన వసతులు, సిబ్బంది ఏర్పాటుకోసం ఒక కమిటీని ఏర్పాటుచేయనున్నామని, ఈ ఉత్తర్వులు జనవరి 1 నుంచి అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. ఇందువల్ల జిల్లాలోని సుమారు 4వేల కుటుంబాలు పోస్టల్ ఉద్యోగులు, టెలికామ్ ఉద్యోగులు పెన్షనర్‌లకు లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించినందుకు ఈ సందర్భంగా కేంద్ర కమ్యూనికేషన్, ఆరోగ్యశాఖల మంత్రులకు విపిఆర్ తన ధన్యవాదాలను తెలియజేశారు.

# నెల్లూరుకు మణిహారం.. చందన

**- ప్రశంసించిన మంత్రి సోమిరెడ్డి**



డ్రా తీసి విజేతను ప్రకటిస్తున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నెల్లూరు చందన-సింఎఆర్ భళాభళి ఆఫర్స్‌లో క్రిస్టమస్ బంపర్ డ్రాలో నెల్లూరుకు చెందిన జి.పాల్ (కూపన్ నెం. 144520) విజేతగా నిలిచి డాట్సన్ రెడీగో కారును గెలుచుకున్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఈ లక్కీడ్రాను తీసి పాల్‌ను విజేతగా ప్రకటించారు. అదేవిధంగా గత ఆదివారం వీక్లీడ్రాలో మోటారుబైక్ విజేతకు హీరో మోటార్‌బైక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ, నెల్లూరు నగరంలో అత్యంత అధునాతనమైన రీతిలో చందన-సిఎంఆర్ షాపింగ్‌మాల్‌ను నెలకొల్పి సింహపురివాసులకు అత్యంత తగ్గింపు ధరలకే వస్త్రాలు, బంగారు ఆభరణాలు అందిచడమే కాక, పండుగల సందర్భాల్లో లక్కీడ్రా విజేతలకు ఖరీదైన గృహోపకరణాలు, మోటార్‌బైక్స్, కార్లు అందజేస్తున్న ఘనత చందన-సిఎంఆర్‌కే దక్కిందన్నారు. ఈ అవకాశాన్ని సింహపురి ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. డైలీడ్రా తీసిన నెల్లూరు నగర టిడిపి ఇన్‌ఛార్జి ముంగమూరు శ్రీధర కృష్ణారెడ్డి మాట్లాడుతూ, చందన-సిఎంఆర్ షాపింగ్‌మాల్ నెల్లూరులో ఉండడం నగర ప్రజల అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సత్యనాగేశ్వరరావు, డి.రాజేష్, చందన అధినేత మావూరి శ్రీనివాసరావు, రాజీయాడ్స్ పెంచలయ్య, శైలేష్ తదితరులు పాల్గొన్నారు. గతవారం డైలీ డ్రా విజేతలైన 50 మందికి ఈ సందర్భంగా మిక్సీ, గ్రైండర్, గ్యాస్ స్టౌ, మైక్రోఓవన్, కుక్కర్‌లను అందజేశారు.

# వైయస్సార్ సీపీలోకి యువకులు



ఎమ్మెల్యే అనిల్, డిప్యూటి మేయర్ ముక్కాల సమక్షంలో వైసిపిలో చేరిన యువకులు

నెల్లూరు 8వ డివిజన్ కు చెందిన దాదాపు 100 మంది యువకులు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, నగర డిప్యూటీ మేయర్ ముక్కాల ద్వారకానాథ్ సమక్షంలో ఈనెల 23న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ సీపీలో యువతకు ప్రత్యేక ప్రాధాన్యత వుంటుందని, జగన్ మోహన్‌రెడ్డిని సీఎంని చేసుకోవాలనే సంకల్పంతో పార్టీలో చేరడాన్ని అభినందిస్తున్నానన్నారు. త్వరలో పార్టీలో పెద్ద నాయకులు చేరేందుకు సిద్దంగా వున్నారన్నారు. గుట్టిపూడి మహేంద్ర, గడ్డి మహేష్, బూదల అవినాష్ బూదూరు దుర్గాప్రసాద్, సిద్దార్ధ తదితరులు పార్టీలో చేరారు.

# నేత్రపర్వం చేయనున్న.. నేత వస్త్రాలు

## 29 నుంచి జనవరి 13 దాకా నగరంలో చేనేత ఎగ్జిబిషన్

ఈనెల 29 నుంచి వచ్చే నెల 13వతేది దాకా నెల్లూరీయులకు అత్యంత ఆకర్షణీయమైన చేనేత వస్త్రాలు నేత్రపర్వం చేయనున్నాయి. దేశంలోని అనేక ప్రాంతాల్లో చేనేతకారులు అద్వితీయంగా రూపొందించిన ఎన్నో రకాల చేనేత వస్త్రాలు ఇక్కడ కొలువుదీరనున్నాయి. నేతన్నలు తయారుచేసిన వస్త్రాలకు సరైన మార్కెటింగ్ సదుపాయం కలిగించేందుకు, దేశంలోని వివిధ ప్రాంతాల్లో తయారైన చేనేత వస్త్రాలను ఒకే వేదిక మీదకు తెచ్చి, సరసమైన ధరలకే వీటిని వినియోగదారులకు అందుబాటులో ఉంచేందుకు ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు చేనేత జౌళిశాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ కె.శ్రీకాంత్ ప్రభాకర్, జాయింట్ డైరెక్టర్ ఎం.నాగేశ్వరరావు, అడిషనల్ డైరెక్టర్ వి.భీమయ్య పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో నెల్లూరులో ఈ ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామని, నగరంలోని మినీబైపాస్‌రోడ్, రామ్మూర్తినగర్‌లో ఉన్న మహేశ్వరి పరమేశ్వరి కల్యాణ మండపంలో నిర్వహించే ఈ ఎగ్జిబిషన్‌లో చేనేత, పట్టు వస్త్రాలతో పాటు ఫర్నిషింగ్, కార్పెట్లు, తెలుగురాష్ట్రాల్లోని ఉప్పాడు, జమదానీ, వెంకటగిరి, మాధవరం, ధర్మవరం, పోచంపల్లి, గద్వాల్ పట్టుచీరలతో పాటు పంజాబీ డ్రెస్ మెటీరియల్, పొందూరు కాటన్‌షర్టింగ్, లుంగీలు, పంచలు, దుప్పట్లు, టవల్స్ వగైరాలన్నీ లభిస్తాయన వారు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 80 చేనేత సహకార సంఘాల ఉత్పత్తిదారులు ఈ ఎగ్జిబిషన్‌లో తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు.

# నేతల జాతకాలు తేలనున్నాయి!

(మొదటి పేజీ తరువాయి)

***21వ శతాబ్దం భారతదేశానిదే... ప్రపంచంలో అగ్రగామికానున్న భారత దేశం... చాలాకాలం నుండి వింటున్న మాటలివి. మరి ఈ మాటలు నిజమవుతాయా? కలగా మిగిలిపోతాయా? ఎందుకంటే ఇకనుండి దేశాన్ని పరిపాలించబోయే పాలకుడి నాయకత్వ సామర్థ్యంపై దేశ భవిష్యత్ ఆధారపడబోతోంది.***

2019... అత్యంత కీలకమైన సంవత్సరం. దేశ భవిష్యత్‌ను నిర్దేశించే ప్రధాని ఎవరో నిర్ణయించే సంవత్సరం. అంతేనా గల్లీ నుండి ఢిల్లీ దాకా 543మంది లోక్‌సభ సభ్యులు, వేలసంఖ్యలో ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రతినిధుల తలరాతను నిర్ణయించే సంవత్సరం. ఢిల్లీ పీఠమెవరిదో, నవ్యాంధ్ర సీఎం ఎవరో నిర్ణయించబోయే మహత్తర కాలం.

## జనవరిలోనే సెగలు...

దేశం కొత్త ఏడాదిలోకే కాదు, ఎన్నికల ఏడాదిలోకి కూడా అడుగుపెట్టబోతోంది. జనవరి అంటే చలి లెక్క... కాని ఎన్నికల సెగ కూడా అప్పుడే మొదలు కానుంది. జాతీయ రాజకీయాలు అప్పుడే వేడెక్కాయి. ప్రధాని పీఠం నుండి నరేంద్ర మోడీని దించేయడమే తమ జీవిత లక్ష్యం అన్నట్లు ఇతర పార్టీలన్నీ కూటమి కడుతున్నాయి. దాదాపు 60ఏళ్ల పాటు దేశాన్ని పాలించి, ఈ దేశాన్ని ఇంకా కూడా అభివృద్ధి చెందుతూనే వున్న దేశంగా చేసి, ప్రజలకు పనులు చూపించకుండా సంక్షేమ పథకాలతో ఓట్ల వస్తువులుగా చూసిన కాంగ్రెస్ పార్టీయే మళ్ళీ అధికారంలోకి రావాలని, వస్తుందని కొందరు కలలు కంటున్నారు. 19వ శతాబ్దంలో పుట్టిన కాంగ్రెస్, 20వ శతాబ్దం చివరకు చాలా వరకు పతనమైంది. అలాంటి పార్టీ 21వ శతాబ్దంలో తిరిగి కోలుకుంటుందా? ఈసారి ఢిల్లీ పీఠంపై కాంగ్రెస్ నేతలు పెద్ద ఆశలే పెట్టుకున్నారు. రాహుల్‌ను ప్రధానిగా చూడాలన్న సోనియమ్మ ముచ్చట ఇంకా తీరలేదు. ఎన్నికలకు పోతే కాంగ్రెస్‌కు సొంతంగా మెజార్టీ రాదు. అందుకే రాహుల్ అడ్డమైన వాళ్ళ చుట్టూ తిరుగుతున్నాడు. మరి ప్రధాని పదవికి రాహుల్ ఒక్కడేనా... బీజేపీని ఓడిస్తే తామే ప్రధాని కావచ్చు అనే ఊహల్లో మమతా, ములాయం, మాయావతి, చంద్రబాబు, పవార్ వంటివాళ్ళు తేలిపోతున్నారు. మొన్న రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో బీజేపీ ఓడిపోవడం వీరిలో ఆశలను రెట్టింపు చేసింది.

మరి బీజేపీ అంత సులభంగా అధికారాన్ని కోల్పోతుందా? గత నాలుగున్నరేళ్ళ చరిత్రను పరిశీలిస్తే దేశ వ్యాప్తంగా కూడా బీజేపీ సక్సెస్ రేటు ఎక్కువగానే వుంది. బీజేపీ ఆనవాళ్ళు లేని రాష్ట్రాలలో సైతం ఆ పార్టీ అధికారంలోకి రాగలిగింది.

## భారత్‌కు ప్రత్యేక గుర్తింపు

మరి నరేంద్ర మోడీ పరిపాలనను కూడా చూద్దాం... ఎలాంటి కుంభకోణాలు లేవు. అవినీతి ఆరోపణలు లేవు. ప్రపంచ దేశాలలో భారత్ అంటే ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఉగ్రవాదం విషయంలో ప్రపంచానికి పాకిస్థాన్‌ను దోషిగా చూపించగలిగింది. పాక్ ఆర్థిక మూలాలను దెబ్బతీసింది. మిడిసిపడుతున్న చైనాను సైతం దారికి తెచ్చాడు. దేశ వ్యాప్తంగా జాతీయ రహదారులు, రైల్వేల విషయంలోగాని, సాంకేతిక సమాచార వ్యవస్థలలో వూహించనంత అభివృద్ధి. ఇక ఆర్థికవృద్ధి చూస్తే అగ్రరాజ్యాలకు ధీటుగా వుంది. అపసోపాల మధ్య ప్రవేశపెట్టిన జిఎస్టీ అప్పుడే లైన్‌లో పడి సత్ఫలితాలనిస్తోంది. పన్నుల వసూళ్లు పెరిగాయి. సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేయడం మాటలద్వారా కాదు, చేతల ద్వారా చూపిస్తున్నారు. కాంగ్రెస్ హయాంతో పోలిస్తే ఉగ్రదాడులను అరికట్టారు. ఒక్క నోట్ల రద్దు విషయంలో తప్పితే నరేంద్ర మోడీ పాలనలో ఎత్తి చూపడానికి ఎలాంటి లోపాలు లేవు. మరి ఇంతటి సమర్థుడైన ప్రధానిని దించేసి ఏం చేస్తాడో తెలియని రాహుల్ లేదా మరో నాయకుడిని నెత్తినెక్కించుకోవడానికి ఈ దేశం సిద్ధంగా వుందా? 2019 ఈ విషయాన్ని తేల్చనుంది.

## నవ్యాంధ్రలో కొత్త అధ్యాయమా?

ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, రాష్ట్ర భవితకు 2019 ఎన్నికలు కీలకం కానున్నాయి. లోక్‌సభతో పాటే ఏపి శాసనసభకు కూడా ఎన్నికలు జరగబోతున్నాయి. రాష్ట్ర విభజన అనంతరం 2014లో జరిగిన ఎన్నికల్లో వివిధ సమీకరణాల రీత్యా తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది. ఎన్నో వర్గాల ప్రజలు అనుభవజ్ఞుడని చెప్పి చంద్రబాబుకు ఓట్లేశారు. కాని ప్రజలు ఆయనపై పెట్టుకున్న ఆశలు నీరుగారాయి. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని ఆయన గట్టెక్కిస్తాడనుకుంటే, మరింతగా అప్పుల్లోకి నెట్టాడు. కేంద్రం కూడా విభజన హామీ ప్రత్యేక హోదాను పక్కనపెట్టింది. చంద్రబాబు ఆర్భాటాలకు వేలకోట్ల ప్రజాధనం కర్పూరంలా కరిగిపోయింది. అమరావతి రాజధాని పేరుతో కాలయాపన తప్ప, వాస్తవంగా పరిపాలనకు కావాల్సిన రాజధానిపై ప్రభుత్వం దృష్టిపెట్టలేదు. ప్రతి అంశంలోనూ దోపిడీయే. అవినీతికి లైసెన్స్‌లిచ్చేసారా అన్నట్లుగా పరిపాలన సాగుతోంది. ఈ నాలుగున్నరేళ్ళ చంద్రబాబు పాలనపై రాష్ట్రంలోని ఏ వర్గం ప్రజలు సంతృప్తి చెందడం లేదు.

ఇలాంటి వాతావరణంలో మరో మూడు నాలుగు నెలల్లో రాష్ట్రంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ప్రధాన పోటీ మళ్ళీ తెలుగుదేశం, వైసిపిల మధ్యే! 2014 ఎన్నికల్లో టిడిపితో పొత్తు పెట్టుకున్న బీజేపీ, జనసేనల వైఖరి ఏంటన్నది ఇంకా తేలలేదు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చడానికి పవన్‌కళ్యాణ్ చంద్రబాబు సూచనతోనే విడిగా పోటీ చేస్తాడనే టాక్ నడుస్తోంది. మరోపక్క ఎన్నికల వేళకు బీజేపీతో జతకడతాడనే ప్రచారమూ వుంది. ఇక సిపిఎం, సిపిఐ వంటి పార్టీలది ఈ రాష్ట్రంలో నామమాత్రపు పాత్రే! ఎన్నికల నాటికి బీజేపీతో తప్ప ఏ పార్టీతో పొత్తుకైనా వాళ్ళు సిద్ధంగా వుంటారు. 2014 ఎన్నికలలోనే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ మట్టి కొట్టుకుపోయింది. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అంతకు మించి పొడిచేదేమీ వుండదు. ఒకవేళ తెలంగాణలో మాదిరిగా కాంగ్రెస్ – తెలుగుదేశంల మధ్య పొత్తు కుదిరినా అది చంద్రబాబు తన నెత్తిన తాను మట్టి చల్లుకోవడమే అవుతుంది. ఇక మాజీ సిబిఐ జె.డి లక్ష్మీనారాయణ సొంతంగా పార్టీ పెడతాడో లేక ఏదో ఒక పార్టీలో చేరతాడో ఇంకా తేలలేదు.

## జగన్‌కు కీలకం...

అందరికంటే కూడా వైసిపి అధినేత వై.యస్.జగన్మోహన్‌రెడ్డికి 2019 సంవత్సరం ఎంతో కీలకం కానుంది. 2014లో సొంత తప్పిదాల వల్ల అధికారం చేజారింది. 2019లో మాత్రం అలాకాకూడదనే పట్టుదలతో పోరాడుతున్నాడు. తనపై అన్ని వైపుల నుండి శత్రుదాడి జరుగుతున్నా సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాడు. ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం దాకా ప్రారంభించిన పాదయాత్రలో ఇప్పటికే 3500 కిలోమీటర్ల రికార్డ్ మైలురాయిని అధిగమించాడు. రాష్ట్ర వ్యాప్తంగా అనూహ్యంగా ప్రజాదరణ పొందుతున్నాడు. రాష్ట్రంలో ప్రభుత్వం పట్ల వున్న వ్యతిరేకత, జగన్‌పై పెరుగుతున్న నమ్మకం... 2019లో ఆయన ఆశలు ఫలించే వాతావరణం కనిపిస్తోంది.

## సింహపురి వీరులెవరో?

ఏపి రాజకీయాలలో నెల్లూరుజిల్లాది ప్రత్యేకశైలి. ఇక్కడ ఫలితాలపై సర్వత్రా ఆసక్తి వుంటుంది. 2014లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చినా నెల్లూరు జిల్లాలో మాత్రం ఎంపి స్థానాలతో పాటు ఏడు అసెంబ్లీలను వైసిపి గెలుచుకుంది. తెలుగుదేశం 3 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైంది. 2019లో మాత్రం ఈ ఫలితాలను తారుమారు చేయాలని తెలుగుదేశం నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తుండగా, వైసిపి వాళ్ళు మాత్రం 2014లో మిస్సయిన ఆ మూడు స్థానాలను కూడా కలుపుకుని జిల్లాను క్లీన్‌స్వీప్ చేయాలనే పట్టుదలతో వున్నారు. మరి ఎవరి ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో 2019లో చూడబోతున్నాం!

మొత్తానికి 2019 దేశ రాజకీయాలలో ఎన్నో సంచలనాలకు, చరిత్రను మార్చే ఫలితాలకు వేదిక కాబోతోంది. అందుకే 2019 దేశ ప్రజలకు ప్రత్యేకం కానుంది!

**జూడోలో కస్తూరిదేవి స్కూల్**

## విద్యార్థిని ప్రతిభ

ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి జూడో పోటీలలో నెల్లూరులోని కస్తూరిదేవి హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న జి.అనూష కాంస్య పతకం సాధించింది. విజేత అనూషను కరస్పాండెంట్ జె.వి.రెడ్డి, హెడ్‌మిస్ట్రెస్ వనజ, పిఇడి జ్యోతి అభినందించారు.

అధునాతన గృహోపకరణాలకు చిరునామా
అమ్మ ఫర్నిచర్ మాల్
మినీబైపాస్‌రోడ్, నెల్లూరు.
Latest & New Models
ప్రతి కొనుగోలు పై డిస్కౌంట్ కలదు



# మళ్ళీ నడిపిద్దాం..

## ప్రవాస భారతీయ చిన్నారుల వినూత్న సేవా శిబిరం



ఈ నెల 27వ తేదీ నెల్లూరులోని అనిల్‌గార్డెన్స్‌లో ఫ్రీడమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన వాక్ అగైన్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో దాదాపు 900 మంది దివ్యాంగులు వచ్చి వైద్యపరీక్షలు నిర్వహించుకోగా, 845మంది వివిధ పరికరాలు పొందేందుకు అర్హులయ్యారు. మరో వారంరోజుల్లో వీరందరికీ ఆ పరికరాలు అందించనున్నట్లు ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. వికలాంగులను ఆదుకోవాలనే సంకల్పంతో ఇంకార్నెట్ వరల్డ్ అకాడమీ, టెక్సాస్‌లో హైస్కూల్ విద్యను అభ్యసిస్తున్న స్నేహారెడ్డి, ప్రణయ్‌రెడ్డి మరియు కొలంబస్ అకాడమీలో చదువుతున్న నిశ్చల్ చెన్నూరులు ఈ సేవా కార్యక్రమానికి సూత్రధారులుగా నిలవడం విశేషం. స్నేహితుల నుండి సేకరించిన విరాళాలతో ఫ్రీడమ్ ట్రస్ట్ సంస్థాపకులు డాక్టర్ సుందర్ సహకారంతో వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, దువ్వూరు రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



జనవరి 3వ తేదీన నెల్లూరు బి.వి.నగర్‌లో శంకుస్థాపన చేయనున్న బి.సి.భవన్ స్థలం ప్రాంగణాన్ని గురువారం పరిశీలిస్తున్న టిడిపి జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర మరియు బిసి నాయకులు









Edited, Published, Printed & Owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY**. e-mail: roopagroup@yahoo.com